
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 14, జూలై 2025 16 పేజీలు

## లక్ష మంది హాజరయ్యేలా సన్నాహాలు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సామేలు

తిరుమలగిరిలో నేడే నిర్వహించే సీఎం సభకు ఏర్పాటు పూర్తి


10వ పేజీలో..





# కార్డుల పంపిణీతో పథకాల వర్తింపు

*దశాబ్ద కాలంగా రేషన్ కార్డులపై ఎదురుచూపులు*

*ప్రతిష్టాత్మక పథక ప్రారంభానికి జిల్లాలో శ్రీకారం*

*రాష్ట్రంలో **5,61,343** మందికి రేషన్ కార్డులు ఇచ్చిన కాంగ్రెస్*

***84**శాతం మందికి కలుగుతున్న ప్రయోజనం*

*నేడు సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి*

*చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ*

*భారీ జన సమీకరణకు సన్నాహాలు*

***1200** మందితో పోలీసు బందోబస్తు*

*పార్కింగ్ స్థలాల ఏర్పాటు*

*ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు*

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)



దశాబ్ద కాలంగా రేషన్ కార్డుల కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారు. కార్డులు లేక ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారు. అర్హత ఉండి కూడా కార్డులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు వర్తించక నష్టపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీని నిలుపుకునే విధంగా కొత్తగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రేషన్ కార్డుల పంపిణీ నేడు సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపిణీ చేయనున్నారు. 1100 మందికి ముందుగా రేషన్ కార్డులు అందజేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆ తర్వాత మండల, నియోజకవర్గ కేంద్రాలలో మంత్రులు, శాసనసభ్యులు రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నారు. జిల్లాలో రెండు ప్రతిష్టాత్మక పథకాలను ప్రారంభించిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుంది. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి పథకాలను ప్రారంభించేందుకు కృషి చేశారు. మార్చి 30 న ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజూర్నగర్ లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన సంఘటన తెలిసిందే. నేడు కొత్త రేషన్ కార్డులను జిల్లాలోని తిరుమలగిరిలో ముఖ్యమంత్రి పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు, పలువురు మంత్రులు, శాసనసభ్యు లు, అధికారులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ప్రభుత్వము జనవరి 26 తర్వాత కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను ప్రారంభించింది. నాటినుండి నిరంతరము కొనసాగుతుంది. ఇప్పటివరకు రాష్ట్రంలో కొత్తగా జారీ చేసిన, చేస్తున్న రేషన్ కార్డుల సంఖ్య 5,61,343 గా నిర్ణయించారు. పాత కార్డులలోని డూప్లికేట్ పేర్లు తొలగించిన తర్వాత ప్రస్తుతము కార్డుల్లో సభ్యుల సంఖ్య 3,09,30,911 గా తేల్చారు. రాష్ట్రంలో మొత్తం కార్డుల సంఖ్య 95,56,625. సన్నబియ్యం ఇచ్చే కార్డులు 3,09,30,911 గా నిర్ణయించారు. రాష్ట్రంలో కొత్తగా 5,61,343 రేషన్ కార్డులు అందజేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దీంతో 45,34,430 మందికి ప్రయోజనము చేకూరుతుందని అన్నారు. పెద్ద ఎత్తున రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందని మంత్రి పేర్కొన్నారు. నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డుల పంపిణీ కొనసాగుతున్న నేపథ్యంలో ఎంతోమంది ప్రభుత్వ పథకాలకు దగ్గరవుతున్నారు. పథకాలు వర్తిస్తున్నాయి. ప్రయోజనం పొందుతున్నారు. సూర్యాపేట జిల్లాలో కొత్తగా 24,082 మందికి రేషన్ కార్డులు అందనున్నాయి. నేడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా కార్డులను అందుకోనున్నారు. దశాబ్ద కాల నిరీక్షణకు తెరపడుతుందని లబ్ధిదారులు అంటున్నారు. ముఖ్యమంత్రి సభకు భారీ జన సమీకరణకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. లక్ష మంది సభకు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు కార్యాచరణ రూపొందించి అందుకు అనుగుణంగా పార్టీ నాయకులు భారీ జన సమీకరణకు ప్లాన్ చేస్తున్నారు. సభా వేదికను సిద్ధం చేశారు వర్షం వస్తే అంతరాయం కలగకుండా జర్మన్ షెడ్లు ఏర్పాటు చేసి సభా వేదికను ఏర్పాటు చేశారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సభ వేదిక ఏర్పాట్లను పర్యవేక్షి స్తున్నారు. పలువురు ఎమ్మెల్యేలు కూడా దగ్గరుండి వేదిక ఏర్పాట్ల పనుల్లో నిమగ్నమయ్యారు. ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా ఇప్పటికే తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు నియోజకవర్గంలో 1400 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వస్తున్న నేపథ్యంలో నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే సామేలు ముఖ్యమంత్రి కి విన్నవించనున్నారు. ఏ అభివృద్ధి పనులు చేపట్టాలో అందుకు ఏ మేరకు నిధులు అవసరమో విన్నవించేందుకు సిద్ధమయ్యారు. ఇది ఇలా ఉండగా ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో సీఎం సభకు 1200 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. సూర్యాపేట, నల్లగొండ, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల నుంచి పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు. పోలీస్ సిబ్బందితో ఆదివారము సూర్యాపేటలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పలు సూచనలు సలహాలు ఇచ్చారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విదులు నిర్వహించాలని పార్కింగ్ ప్రదేశాలను వాహనదారులకు చూపిస్తూ ట్రాఫిక్ పునరుద్ధరించాలని ఆదేశించారు. పార్కింగ్ ప్రదేశాలలోనే వాహనాలు నిలిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు సెక్యూరిటీ మేనేజ్మెంట్ బహిరంగ సభ ప్రాంగణంలో సెక్యూరిటీ ఎలిఫ్యాడ్ వద్ద పరిస్థితిని ఎస్పీ నరసింహ సమీక్షి ంచారు. నలుగురు అదన పేస్పీలు ఆరుగురు డీఎస్పీలు 33 మంది ఇన్స్పెక్టర్లు 110 మంది సబ్ ఇన్స్పెక్టర్లు 185 మంది ఏఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్స్ 650 మంది కానిస్టేబుల్స్ హోంగార్డ్స్ 150 మంది మహిళా సిబ్బందితో సెక్యూరిటీ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. వీటితోపాటు స్పెషల్ పార్టీలు డాగ్ స్క్వాడ్ బాంబ్ స్క్వాడ్ రోప్ టీమ్స్ మఫ్టీ టీమ్స్ బందోబస్తులో ఉంటాయన్నారు. పార్కింగ్ స్థలాలను కూడా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. సూర్యాపేట తొర్రూరు జనగాం వైపుగా వచ్చే ఆర్టీసీ బస్సులు పెద్ద వాహనాలు తిరుమలగిరి క్రాస్ రోడ్డు నుండి జనగాం వెళ్లే రోడ్డు మార్గంలో ఎడమ వైపున ఉన్న అగ్రికల్చర్ మార్కెట్ యార్డు, సంతలో వాహనాలను నిలుపుకునేలా పార్కింగ్ నిర్ణయించారు. సూర్యాపేట తొర్రూరు జనగాం వైపుగా వచ్చే ట్రాక్టర్లు డీసీఎంలు తిరుమలగిరి క్రాస్ రోడ్డు నుండి జనగాం వెళ్లే రోడ్డు మార్గంలో ఎడమవైపున సొంత వెనకాల స్థలములో ఏర్పాటుచేసిన ప్రదేశంలో పార్కింగ్ చేయాలి. జనగామ తొర్రూరు సూర్యాపేట వైపుగా వచ్చే కార్లు ఆటోలు ద్విచక్ర వాహనాలు మినీ వ్యాన్లు వలిగొండ రోడ్డులో వచ్చి చెరువుకట్ట మార్గంలో ఉన్న ప్రదేశాల్లో నిలుపుకోవాలి. తొర్రూరు సూర్యాపేట వైపుగా వచ్చే కార్లు ఆటోలు ద్విచక్ర వాహనాలు మినీ వ్యాన్లు తిరుమలగిరి ఎక్స్ రోడ్ నుండి వలిగొండ వైపు వెళ్లే మార్గంలో ఎడమవైపున ఖాళీ స్థలములు ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశంలో కుడివైపున చెరువు కట్ట మార్గంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలో నిలుపుకోవాలి. వలిగొండ మార్గంలో వచ్చే ఆర్టీసీ బస్సులు పెద్ద వాహనాలు అదే మార్గంలో ఉన్న ఐకెపి సెంటర్ నందు ఏర్పాటుచేసిన పార్కింగ్ ప్రదేశంలో, వెంచర్ నందు ఏర్పాటుచేసిన పార్కింగ్ ప్రదేశంలో వాహనాలు నిలుపుకోవాలి. వలిగొండ వైపుగా వచ్చే కార్లు ఆటోలు మినీ వ్యాన్లు వెంచర్ ప్రదేశంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశంలో నిలుపుకోవాలి. పోలీస్ సిబ్బందికి ఇచ్చిన బ్రీఫింగ్ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి ,జనార్దన్ రెడ్డి ,డిఎస్పీలు ప్రసన్నకుమార్ ,శ్రీధర్ ,శ్రీనివాసరావు ,సురేష్ కుమార్ ,మొగిలయ్య ,రవి ,వెంకట్ రెడ్డి, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న రేవంత్ సర్కార్

**ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్న ప్రభుత్వం**

**ఇందిరమ్మ ఇళ్ళకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

**సొంతింటికలను నెరవేరుస్తాం - వేముల**

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 13*



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఆదివారం నార్కట్‌పల్లి మండలంలోని పలు గ్రామాలలో నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసి మండలంలోని ఏపీ లింగోటం, తొండ్లాయి, చిన్నతుమ్మలగూడెం, చిప్పలపల్లి, బాజకుంట, అమ్మనబోల్, చిన్ననారయణపురం, యడవల్లి, పోతినేనిపల్లె నెమ్మాని, తిరుమలగిరి, మాండ్ర, పల్లెపహడ్, నక్కలపల్లి, శాపల్లి గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం లో మంజూరైన ఇందిరమ్మ



ఇళ్ళు నిర్మాణాలకు కొబ్బరికాయ కొట్టి పేదల కలైన సొంత ఇంటి పనులను ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న కార్యక్రమాలతో ఆయా గ్రామా గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిల సహకారంతో ప్రజా సమస్యలు తర్చడానికి అహర్నిషలు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని, ఒక్కొక్కటిగా ఆరుగ్యారంటీలను పూర్తిగా అమలు చేస్తుందని అన్నారు. నిర్ణీత సమయంలో ఇంటి నిర్మాణం చేసి ప్రభుత్వం ద్వారా అందించే ఐదు లక్షల రూపాయలు లబ్ధి పొందాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం సబ్బిడిగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఉమేశ్, సంబంధి శాఖల అధికారులు, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్ రెడ్డి ,బండ సాగర్ రెడ్డి ,మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మార్కెట్ వైస్ చైర్మన్ ఐత రాజు యాదయ్య, నేతగాని కృష్ణ, రేగట్టె నవీన్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, రాధారపు బిక్షపతి విజయలక్ష్మి, కొమ్మనబోయిన మల్లేష్, సట్టు సత్తయ్య, వారాల రమేష్ ,చిట్యాల మార్కెట్ డైరెక్టర్ ధారా యాదయ్య, గాయం శ్యాంసుందర్ రెడ్డి , తండ సైదులు, గడ్డం పశుపతి, బైరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మెడబోయిన ఐలయ్య ,ఉగ్గెపెల్లి ఆంజనేయులు ,గద్దగూటి యాదగిరి, కొత్తపేట స్వామి, ఇట్టబోయిన నరేష్, గందమల్ల రాజేష్, ఒరుగంటి వెంకన్న ,ఇట్టబోయ్ మహేష్, బండి మహేష్, మేడబోయిన నాగరాజు , దాసరి శివ, బెల్లి భాస్కర్ , మెడబోయిన కళ్యాణ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలో 19 పేకాట కేసుల అరెస్ట్‌లు

## సిఐ జి.చరమందరాజు

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 13 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలో ఇప్పటి వరకు 19 పేకాట కేసులు నమోదు చేసినట్లు సిఐ జి.చరమందరాజు ఆదివారం తెలిపారు. ఆదివారం హుజూర్‌నగర్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గవ్యాప్తంగా 19 కేసుల్లో భాగంగా హుజూర్‌నగర్ స్టేషన్ పరిధిలో 3, గరిడేపల్లి పరిధిలో 7, నేరేడుచర్ల పరిధిలో 3, మఠంపల్లి



పరిధిలో 3, పాలకీడు పరిధిలో 3, ఈ కేసులలో 137 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.1 లక్ష 36 వేల 750 నగదు, 45 బైక్‌లు, 67 సెల్‌ఫోన్‌లు ఈ కేసుల్లో స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గపరిధిలో పేకా ట ఆడేవారిపై ప్రత్యేక నిఘా ఉంచామని, ఎవరు కూడా చట్టవిరుద్ధమైన పేకాట ఆడకూడదని హెచ్చరించారు. ఎవరైనా పేకాట ఆడుతున్న సమాచారం అందిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు.

# చిన్న వయసులో చాటిన పెద్ద మనసు!! తోటి విద్యార్థిని కుటుంబానికి పదవ తరగతి చిన్నారుల చేయూత



*చిట్యాల రూరల్, జూలై 13, ప్రభాతవార్త:*

తండ్రిని కోల్పోయిన తోటి విద్యార్థినికి చేయూత అందిస్తూ చిన్నారులు మానవీయతను చాటారు. చిన్న వయసులోనే బాధను గమనించి, సహనుభూతిని సేవగా మలిచారు. ఈ సంఘటన చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలో ఆదర్శంగా నిలిచింది. చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన వడ్డేపల్లి సైదులు ఇటీవల వ్యవసాయ పనుల సమయంలో మూర్ఛ రావడంతో పొలంలోని బురదలో కూరుకుపోయి ఊపిరాడక మృతి చెందాడు. ఈ సంఘటనతో కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి చేరింది. మృతుడి కూతురు మహేశ్వరీ అదే గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో పదవ తరగతి చదువుతోంది. తండ్రిని కోల్పోయిన మహేశ్వరీ స్థితిని గమనించిన ఆమె స్నేహితులు స్పందించారు. వారు దాచుకున్న కొద్దిపాటి డబ్బులను కలిపి 25 కేజీల బియ్యం, 15 కేజీల నూనెను కొనుగోలు చేసి ఆదివారం ఆమెకు అందించారు. తమ తోటి విద్యార్థిని కుటుంబానికి ఈ విధంగా చేయూత ఇచ్చారు. చిన్నారుల ఈ నిస్వార్థ సహాయ చర్యను గ్రామస్థులు హృదయపూర్వకంగా అభినందించారు. ఇలాంటి ఉదాత్త భావన ఉన్న పిల్లలు ఈనాటి సమాజానికి ఎంతో అవసరం అంటూ పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మిరియాల సింధు, తండ దివ్యశ్రీ, మిరియాల బిందు,వడ్డేపల్లి ఇందు, జీడిమెట్ల హరిచందన, పుష్పాక సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# వానల కోసమే కప్పకాముడు తంతు



*చిట్యాల రూరల్, జూలై 13, ప్రభాతవార్త*

:చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామంలో ఆదివారం ఓ ప్రత్యేకమైన సాంప్రదాయ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాభావం కొనసాగుతున్న నేపథ్యంలో వర్షాలు కురవాలని కప్పకాముడు పేరుతో గ్రామ మహిళలు కప్పలను బట్టలో చుట్టి రోకలి బండకు కట్టి ఊరేగింపుగా ఇంటింటికీ తిప్పారు. వానలు పడాలని ప్రార్థిస్తూ పాటలు పాడుతూ, ఆటలు ఆడి గ్రామ వీధులను సందడిగా మార్చారు. ఈ సందర్భంగా వారు ప్రకృతికి పిలుపునిస్తూ వానలు కురవాలని ప్రార్థనలు చేశారు. వర్షాభావం నివారణకు సంప్రదాయాలను ఆశ్రయిస్తూ ప్రజలు తమ నమ్మకాన్ని కొనసాగించటం విశేషం. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, బాలికలు, యువతులు, మాజీ సర్పంచ్ కట్టంగూరి పద్మ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేతేపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదం..



*...!!!ప్రభాతవార్త కేతేపల్లి జూలై 13*

కేతేపల్లి మండలం ఇనుపాముల శివారు లో జరిగింది, సూర్యాపేట నుంచి నకిరేకల్ సిమెంట్ లోడ్ తో వెళ్తున్న ఆటోను ఖమ్మం నుండి హైదరాబాద్ వెళ్తున్న కారు వెనుక నుంచి ఢీ కొట్టింది, ఆటోలో ఉన్న వారికి స్వల్ప గాయాలు అయ్యాయి, క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, పోలీసు వారు సంఘటన స్థలాన్ని చేరుకొని ఎస్సై ఉప్పల సతీష్ పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని అన్నారు.

# గోపా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పెద్ది రమేష్ గౌడ్

*కట్టంగూర్ జులై 13, ప్రభాతవార్త*



గోపా(గౌడ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్) నల్లగొండ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన పెద్ది రమేష్ గౌడ్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని గౌడ హాస్టల్లో జరిగిన జిల్లా కమిటీ నూతన సర్వసభ్య సమావేశంలో పెద్ది రమేష్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా పెద్ద రమేష్ గౌడ్ నల్లగొండ జిల్లా కేంద్రంలో భారతీయ జీవిత బీమా సంస్థలో విధులు నిర్వహిస్తున్నా రు. ఈ సందర్భంగా పెద్ది రమేష్ గౌడ్ మాట్లాడుతూ గోపా విస్తరణ కు నియోజకవర్గ, మండల కమిటీల ఎంపికకు నిరంతరం కృషి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన గోపా సభ్యులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పెద్ది రమేష్ గౌడ్ కు అభినందనలు తెలియజేశారు.

# విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

*చిట్యాల రూరల్, జూలై 13, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో ఆదివారం ఉదయం విద్యుదాఘాతం విషాదాన్ని మిగిల్చింది. గ్రామానికి చెందిన నకిరేకంటి గణేష్ ఇంట్లో షార్ట్‌సర్క్యూట్ తో మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు ఇంటినంతటికి వ్యాపించడంతో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. రోజువారీ కూలీగా పనిచేస్తున్న గణేష్, భార్యా, ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్నాడు. ప్రమాద సమయంలో మంటలు ఒక్కసారిగా ఎగిసిపడడంతో ఇంట్లో నుండి కుటుంబం బయటకు పరుగులు తీసి ప్రాణాలు కాపాడుకున్నారు. కానీ ఇంట్లోని నిత్యావసర సామాగ్రి, దుస్తులు, వంట పాత్రలు, అలాగే ఇటీవల పొదుపుగా దాచిన రూ.2.80 లక్షల నగదు మంటల్లో బూడిదగా మారిపోయాయని, దీంతో ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపారు. మంటలు బయటకు వచ్చేసరికి సమీపంలోని ప్రజలు నీరు చల్లి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. కానీ అప్పటికే తీవ్ర నష్టం జరిగిపోయింది. ఈ ఘటనపై గ్రామస్థులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిరుపేద గణేష్ కుటుంబాన్ని ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

# మాజీ సైనికుడు మృతి..

*మఠంపల్లి. జూలై 13 ప్రభాతవార్త:*



మండలంలోని పెదవీడు గ్రామానికి చెందిన మాజీ సైనికుడు సాముల కోటిరెడ్డి (45) ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెడ్ అయి హైదరాబాదులో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. వివరాల్లోకెళ్తే కోటిరెడ్డి గత 22 సంవత్సరాలుగా ఆర్మీలో సేవలందించి మూడు నెలల క్రితం ఉద్యోగ విరమణ పొందాడు వారం రోజుల క్రితం మండలంలోని సుల్తాన్పూర్ తండా నుండి స్వగ్రామం అయిన పెదవీడుకు ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా మార్గం మధ్యలో రోడ్డు ప్రమాదం లోతలకు తీవ్ర గాయం కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు గత వారం రోజులుగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి22 సంవత్సరాల పాటు దేశానికి సేవలందించి ఇటీవలే ఉద్యోగ విరమణ పొందిన కొన్ని రోజులకే కోటిరెడ్డి చనిపోవడంతో గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు ఈయనకు,భార్య ,ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు.

# మూడవరోజు కొనసాగుతున్న గంధమల్ల రిజర్వాయర్ సర్వే

*తుర్కపల్లి, జూలై 13 ప్రభాత వార్త*



త్తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో ఆదివారం రిజర్వాయర్ సర్వే పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఈ ఆర్. రూపులా మాట్లాడుతూ సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు .సర్వే నీటితో మూడవరోజు నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ ఈ ఈ లు అంజి మున్నీసా, అంబికా, లావణ్య, మధునాథ్, సర్వేయర్లు దేవా నాయక్, కనకయ్య ,శ్రీనివాస్, కాంట్రాక్టర్ గణేష్, ఆర్ ఐ జహంగీర్, ఎస్సై తక్యుద్దీన్ ,పోలీసులు పాల్గొన్నారు

# జాలాలో మూడు రోజుల క్రితం వ్యక్తి మృతి

*రాజాపేట, జూలై 13 ప్రభాతవా ర్త*

మూడు రోజుల క్రితమే వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని జాలలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన ఇస్మాయిల్ (50) తాపీ మేస్త్రి గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇంట్లో ఒక్కడే నివాసం ఉండే వాడు. కాగా ఇంట్లో నిద్రిస్తున్న క్రమంలో మృతి చెందాడు. మండలంలోని పాముకుంట ఆవాస గ్రామానికి కాసేగూడెం చెందిన వ్యక్తి పని కోసం తీసుకువెళ్దామని వచ్చి ఎంత పిలిచినా పలకక పోవడంతో కిటికీలోంచి తొంగి చూడగా మృతి చెంది ఉన్నాడు. గత మూడు రోజుల క్రితమే మృతి చెందాడని గ్రామస్తులు భావిస్తు న్నారు. కుళ్ళి పోయి ఉన్న మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆలేరు ప్రభుత్వ దవాఖానకు తరలించి ఎస్ఐ అనిల్ కుమార్ కేసు నమోదు చేసుకున్నారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDL DISTRICT & SESSIONS JUDGE: AT L.B. NAGAR, R.R. DISTRICT**
**I.A NO. 102 OF 2024**
**In**
**O.S. No. 51 OF 2013**

BETWEEN:
**Sri Gundla Mallesha (Died per Lr's)**
**Sri Gundla Balamma & 4 others.**
**...Petitioner/Plaintiffs**

AND
**Sri Gundla Pochaiah (Died per Lrs')**
**& 14 ors. ...Respondents/Defendants**

**NOTICE**

TO,
**1. Mallela Mallesh,** S/o Yadaiah, Aged about 48 yrs, Occ: Agriculture, R/o 2-100, Pillaipalli Village, Pochampalli Mandal, Nalgonda Dist.
**(RESPONDENT NO. 12 )**
**2. Mallela Ashok** S/o Yadaiah, Aged 39 yrs, Occ: Agriculture, R/o 2-100, Pillaipally Village, Pochampally Mandal, Nalgonda Dist. **(RESPONDENT NO.14)**

Please take notice that the above named plaintiffs have filed an application vide I.A. No. 102 of 2024 under Order 22 Rule 4 R/w Section 151 of CPC to bring you (Respondents 12 & 14) as legal heirs of Late Mallela Komaramma in a Suit for partition and Separate possession Vide O.S. No. 51 of 2013, the said I.A and suit is posted to **31-07-2025** for your appearance, appear before the Hon'ble I ADDL DISTRICT & SESSIONS JUDGE: AT L.B. NAGAR, R.R. DISTRICT, on **31-07-2025 at 10:30 AM,** either in person or through your counsel. Failing which order will be passed on your absence.

(BY ORDER OF THE COURT)

**M/s Vennamraj Venkateshwar Rao, Vennamraj Vijay Kumar, & Vennamraj Pranay Kumar, Advocates,**
Office: 110 & 111, 1st Floor, Jade Arcade Complex, M.G. Road, Paradise Circle, Secunderbaad-50003.

# చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సును విజయవంతం చేయాలి



**మునగాల జులై 13 ప్రభాతవార్త**

చేయూత పెన్షన్ దార్ల జిల్లా సదస్సు విజయవంతం చేయాలని వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కలకోవ లో వికలాంగులతో నిర్వహించిన సమావేశంలో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా అధికారంలో ఉన్నప్పుడు మరోలా ప్రవర్తిస్తూ తెలంగాణ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఎన్నికల సమయంలో వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అధికారంలోకి వచ్చిన నెల నుంచే చేయూత పింఛన్లను అన్నింటిని పెంచుతామని వికలాంగులకు అయితే ఆర్టీసీ లోను ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని అన్నారని తెలిపారు. రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరు చేసి ప్రత్యేక శాఖగా కొనసాగిస్తామని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పాలన పూర్తయిన నేటికీ వృద్ధులకు వితంతులకు గీత కార్మికులకు బీడీ కార్మికులకు ఒంటరి మహిళలకు వికలాంగులకు పెంచుతానన్న పింఛన్లు పెంచకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. పింఛన్దారుల పట్ల ప్రదర్శిస్తున్న వివక్షను వెంటనే విడనాడి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా చేయూత పెన్షన్లను అన్నింటినీ పెంచాలని కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈనెల 14న చేయూత పెన్షన్ దారుల సూర్యాపేట జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సుకు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా అవుతున్నారని అన్నారు జిల్లాలో ఉన్న వృద్ధులు వితంతువులు వికలాంగులు గీతా కార్మికులు బీడీ కార్మికులు ఒంటరి మహిళలు మరియు ఇతర సామాజిక పింఛన్దారులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం ఖాసిం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత సతీష్ సంఘం మండల అధ్యక్షులు గోపి రెడ్డి. మదన్ మోహన్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు గోగుల .శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విరాళంగా బియ్యం అందజేత

**నడిగూడెం, జూలై 13, ప్రభాత వార్త:**



మండల కేంద్రమైన నడిగూడెం కు చెందిన కాసాని నాగేశ్వరావు ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి పడి మృతి చెందడం బాధాకరమని కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ అన్నారు. ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని విరాళంగా అందజేశారు. కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, నాయకులు బియ్యాన్ని అందజేసిన అనంతరం నాగేశ్వరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఉత్తమ్ పద్మావతి యూవసేన ఆధ్వర్యంలో తనవంతుగా మండలంలో గ్రామంలో పేద కుటుంబాలకు సాయం చేయడానికి ఎల్లప్పుడు ముందు ఉంటామని చైర్పర్ పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గుండు మహేందర్ మాజీ వార్డ్ నెంబర్ ఎలుగూరి అస్మ నాగరాజు సీనియర్ నాయకులు దున్న వీరాబాబు యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లపు గోపాల్, గ్రామ శాఖ కార్యదర్శి మండవ నర్సయ్య శ్రీరాముల శ్రీను శ్రీకాంత్ వంశీ శ్రీను పాల్గొన్నారు.

## పరిమితికి మించి వైద్యం చేయరాదు



**మునగాల జులై 13 ప్రభాతవార్త**

పరిమితికి మించిన వైద్యాన్ని ప్రజలకు చేయరాదని గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆదివారం మునగాల మండల కేంద్రంలోని ది మునగాల పబ్లిక్ స్కూల్ ఆవరణంలో రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ మునగాల మండలం కమిటీ సంఘం వారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు సలహాలు సూచనలు అందించారు. పరిమితికి మించి వైద్యం చేయకూడదని రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని అన్నారు. రాబోయే సీజన్ వ్యాధులను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని అర్ధాంతరంగా ఆగిపోయిన పారామెడికల్ ట్రైనింగు క్లాసులు మొదలుపెట్టి సర్టిఫికెట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. మునగాల మండలంలోని ఇబ్బందులు ఉన్న ఆర్.ఎం.పి, పి.ఎం.పీ. లకు సంఘం తరపున వారినిఆదుకుంటామని హామీ ఇచ్చారు. సంఘంలోకి నూతనంగా విచ్చేసిన సభ్యులకు ఐడి కార్డు అందించారు, ఈ కార్యక్రమంలో గుణగంటి వెంకన్న గౌడ్, ఎస్ పి. వెంకటప్పయ్య , దొంతగాని రవి బాబు ,భూతం. శ్రీనివాస్, చిలుకూరు ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, నడిగూడెం గౌరవ అధ్యక్షులు వి ఎల్ ఎం గౌడ్, ఉపేంద్ర చారి వెలుగోరి అనిల్ కుమార్, ఆదినారాయణ, కనకాచారి, నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మండవ శ్రీనివాస్ గౌడ్, నరసింహుల గూడెం జానీ పాషా వివిధ మండలంలోని అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## గడ్డివాము దగ్ధం

**నడిగూడెం, ప్రభాతవార్త:**



మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన బూసరాజు ఉప్పులి గడ్డివాము అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం నిప్పు పెట్టడంతో 450 గడ్డిమోపులు దగ్ధమయ్యాయని సుమారు 50 వేల రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు. పశువుల మేత నిమిత్తం ఏర్పాటు చేసిన గడ్డివాము దగ్ధం కావడంతో బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపరిహారము అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సోషల్ మీడియా పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా వ్యవహరించాలి:ఎస్సై ప్రవీణ్

**మునగాల జులై 13 ప్రభాతవార్త**



సోషల్ మీడియా ప్రచారాల పట్ల మండల ప్రజలు, యువత అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ కోరారు . ఈ సందర్భంగా ఆయన విలేకరులతో ఆదివారం మాట్లాడుతూ సామాజిక మాధ్య మాల్లో ఎవరైనా తప్పుడు సమాచారం షేర్ చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. యువత సోషల్ మీడియాను ఉపయోగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్ తదితర సామజిక మాధ్యమాల్లో ఇతరులను కించపరిచేలా, రెచ్చగొట్టేలా, అవమానకర పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సామాజిక మాధ్య మాల్లో అసభ్య పోస్టులు పెట్టేలా ప్రోత్స హించడం, సహకరించడం, కుట్ర చేయడం వంటివి కూడా చట్టరీత్యా నేరమని తెలిపారు. గ్రూప్లో అడ్మిన్లు కూడా జాగ్రత్త వహించాలని సూచించారు. యువత అనవరమైన చిక్కుల్లో పడి భవిష్యత్ను నాశనం చేసుకోవద్దని ఎస్సై మండల యువతకు హెచ్చరించారు. ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో పోస్టు వైరల్ అవుతు ప్రజలను మానసికంగా ఇబ్బం దులకు గురి చేస్తున్నారన్నారు. ప్రజల మనోభావాలు దెబ్బ తినే విధంగా ఉన్నట్లయితే సదర్ వ్యక్తులపై చర్యలు తప్పవు అన్నారు. ఎన్నికల సమీప స్తున్న సమయంలో పార్టీల వారు కూడా వర్గ విభేదాలతో ఒక పార్టీ నుండి మరొక పార్టీని కించపరిచే విధంగా పోస్ట్ చేయరాదని వారికి సూచించారు. తప్పు చేసిన వారిపై శాఖపరమైన చర్యలు తప్పక ఉంటాయన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

**హుజూర్నగర్ రూరల్,జులై13,ప్రభాతవార్త:**

పేదలకు ఏ సమస్య వచ్చినా కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని హుజూర్నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చక్కర వీరారెడ్డి అన్నారు. వేపలసింగారం గ్రామపంచాయితీ మాజీ వార్డుమెంబర్ షేక్ బాబు అనారోగ్య కారణాలతో ప్రయివేటు అసుపత్రిలో ట్రీట్మెంట్ తీసుకున్నాడు. చికిత్స తరువాత వైద్యఖర్చుల కోసం సీఎంఆర్ఎఫ్ నిధుల నుంచి మంజూరైన 36 వేల రూపాయల చెక్కును మాజీ ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి తో కలిసి ఆదివారం లబ్దిదారుడుకు అందజేశారు. పేదలకు సీఎం రిలీఫ్ఫండ్ వరం లాంటిదని ఆపదలో ఆసుపత్రిలో చేరిన వారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో బూసిపల్లి మల్లారెడ్డి, చక్కర వీరమోహన్రెడ్డి ,చక్కర రాంబాబురెడ్డి, మాలోతు వెంకన్న లబ్దిదారులు పాల్గొన్నారు.

# కోదాడ వార్త



## ఐఐటి పట్టా పొందిన సాయి సంతోష్

**నడిగూడెం, జూలై 13, ప్రభాతవార్త:**



నడిగూడెం గ్రామానికి చెందిన బుస్సా సాయి సంతోష్ ఐఐటి గౌహతిలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఆదివారం పట్టా పొందారు. స్థానిక శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు బుస్సా మహేష్, సులోచనల కుమారుడు సాయి సంతోష్ ప్రాథమిక విద్యాభ్యాసం ఇదే పాఠశాలలో పూర్తిచేసి 10 ఇంటర్, శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో పూర్తి చేశారు. ఐఐటి గౌహతిలో కంప్యూటర్ సైన్స్ లో సీటు సాధించి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని కాన్వకేషన్ లో పట్టా పొందారు. సాయి సంతోష్ ను కుటుంబ సభ్యులు స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు.

## బీసీల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**నడిగూడెం, జూలై 13, ప్రభాతవార్త:**

బీసీల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వము బీసీలకు ఇచ్చిన హామీ ని నిలుపుకుందన్నారు. 42!! రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర క్యాబినెట్లో ఆమోదించటం హర్షించదగ్గ విషయం అన్నారు. 42!! రిజర్వేషన్లు అమలు చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వము పేర్కొనడము సంతోషదాయకమన్నారు. రాజకీయ పదవులను చేపట్టేందుకు బీసీలకు మంచి అవకాశం అన్నారు. ఎంతోకాలంగా రిజర్వేషన్ల కోసం ఆందోళనలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేస్తూ ఐక్యతతో రిజర్వే షన్లను బీసీలు సాధించుకున్నారన్నారు. బీసీల సంక్షేమానికి ప్రభుత్వము ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

**నడిగూడెం, జూలై 13, ప్రభాతవార్త:**

ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని జిల్లా డివైఎఫ్ఐ అధ్యక్షుడు కాసాని కిషోర్ కోరారు. మూడు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో టీసీలు, మెమోలు తదితర సర్టిఫికెట్లు తీసుకోవాలంటే యాజమాన్యాలు ఫీజు చెల్లించాలని అంటున్నారని తెలిపారు. మూడు సంవత్సరాలు డిగ్రీ పూర్తి చేసి ఫీజు రియంబర్స్మెంట్ వర్తిస్తుందని ఆశించిన విద్యార్థులకు నిరాశ ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం ఇవ్వకపోతే విద్యార్థులు కళాశాల యాజమాన్యానికి చెల్లించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇంజనీరింగ్ కాలేజీల్లో కూడా మూడు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో నిరక్ష్యం చేయటము విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తుందన్నారు. వెంటనే ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని కిషోర్ డిమాండ్ చేశారు.

## కొనసాగుతున్న అడ్మిషన్ల ప్రక్రియ

**నడిగూడెం, జూలై 13, ప్రభాతవార్త:**

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం రెగ్యులర్, వృత్తి విద్యా కోర్సుల్లో అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. ఈనెల 31 వరకు అడ్మిషన్లు చేయాలని ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో ప్రధాన ఆచార్యులు, లెక్చరర్లు ప్రచారం కొనసాగిస్తున్నారు. ఇప్పటికే జిల్లాలోని ఎనిమిది ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 1500 అడ్మిషన్లు అయినట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. అడ్మిషన్లు పెంచేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని జిల్లా స్థాయి అధికారులు ఆదేశించడంతో లెక్చరర్లు ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. గ్రామాల్లో తిరుగుతూ విద్యార్థులు, తల్లిదండ్రులను కలుస్తున్నారు. కరపత్రాలను అందజేసి కాలేజీల్లో అమలు చేస్తున్న కోర్సులు, సాధిస్తున్న ఫలితాలు తదితర అంశాలను కరపత్రాలు పేర్కొని ప్రచారం చేస్తున్నారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరాలని కోరుతున్నారు. ఈ కోర్సుల్లో చేరితే ఉపాధి అవకాశాలు కలుగుతాయని విద్యార్థులకు వివరిస్తున్నారు. వృత్తి విద్య కోర్సులతో ప్రయోజనము కలుగుతున్నందున వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వ కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య పెంపు లక్ష్యంగా అధికారులు,

# సాగునీటి కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

*బీబీనగర్, జూలై 13 ప్రభాతవార్త:*

సాగునీటి కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తున్నదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ లు అన్నారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ఇరిగేషన్ అధికారులతో కలిసి పునాది గాని కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బునాదిగాని, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాలువల మరమ్మత్తుల పనులకు రూ.500 కోట్ల నిధులు ప్రభుత్వాన్ని నుండి మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికే దక్కుతుందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కాల్వల మరమ్మతు పనులు పూర్తి కావడానికి రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, భువనగిరి



మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బొమ్మ గోని ప్రతిభ బస్వయ్య గౌడ్, మక్త అనంతారం గ్రామ శాఖ అధ్యక్షులు జంగయ్య, వెంకటేష్, మహేందర్, ఎం.డి మోహిన్ తదితరులు పాల్గొన్నారు.

# కొండమడుగు అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల కార్యక్రమం

*బీబీనగర్, జూలై 13 ప్రభాతవార్త:*

మండలంలోని కొండమడుగు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాడిగళ్ళ బాబురావు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాలుగో వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఉప సర్పంచ్ కడెం సాయిలు సన్మానించారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ జ్ఞానమాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని పలువురు మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ మాజీ సర్పంచ్ శివగల్ల ఇస్తారి, మాజీ దేవస్థానం కమిటీ చైర్మన్ భుషపాక మల్లేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చీర ఐలయ్య, ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షుడు పాండు, కడెం జంగయ్య,



మొలగరం బాల నరసింహ్మా, మంద అశోక్ బొడ్డు శివ బాబు, శివగల్ల భానుచందర్, బొడ్డు భాస్కర్, మునిగళ్ళ కృష్ణ, బండారి రాము, ఎడ్ల బాబు, మంద ఆనంద్, మొలగరం భరత్, లోకేష్, రాము, కాడిగళ్ళ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండగ

*భువనగిరి రూరల్ జూలై 13 ప్రభాతవార్త*

: భువనగిరి పట్టణ కేంద్రంలోని కుమ్మరి వాడలో పోచమ్మ తల్లి ఆలయంలో ఆదివారం అంగరంగ వైభవంగా బోనాల పండుగ ఉత్సవాలు నిర్వహించారు. బోనాల పండగకు ముఖ్యఅతిథిగా హాజరైన భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డికి కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో స్వాగతం పలకడంతో పోచమ్మ తల్లిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని, అందరికీ మంచి జరగాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏ వి కిరణ్ కుమార్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రఘునందన్,



నాయకులు తాడేం రాజశేఖర్, కాలేరు లక్ష్మణ్, అశోక్, సుభాష్, సురేష్ యాదవ్, నితీష్, సూరజ్, యాస సంతోష్, ఇండ్ల శ్రీను, సైదులు, శివకుమార్, విక్రమ్, కుమ్మరి కుల సభ్యులు కిష్టయ్య, చంద్రయ్య, బాలసతయ్య, సత్యనారాయణ, తడూరి అంజయ్య, బాలశంకర్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు

*బీబీనగర్, జూలై 13 ప్రభాతవార్త:*

మండలంలోని నెమరగొముల, జియాపల్లి గ్రామాలలో ఆదివారం తెలంగాణ ప్రజల ఆత్మీయ పండుగగా, ఆధ్యాత్మికతతో పాటు సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. బోనాల పండుగలో పోతరాజులు, ఘటాల ఊరేగింపు, తెలంగాణ డప్పు వాయిద్యాల మధ్య నిర్వహించారు. ఆషాఢ మాసంలో జరిగే బోనాల పండుగ లో భాగంగా సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి బోనాల పండుగ రోజుననే ఈ రెండు గ్రామాల్లో బోనాల ఉత్సవాలు జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా స్టోన్స్ క్రషర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలిచెల్మె శ్యామ్, మన్నే బాలరాజు, మన్నె రాజేశ్వర్, ఆముదాల పాండు తదితరులు పాల్గొన్నారు



## డ్రైనేజ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

*భువనగిరి, జూలై 13 ప్రభాతవార్త:*



మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర డ్రైనేజ్ సమస్యలపై బీజేపీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా బ్రహ్మంగారి గుడి నుండి సీతానగర్ కు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న డ్రైనేజ్ పనులు నెలరోజులుగా ఆలస్యం కావడంతో, అక్కడి విద్యార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పట్నం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే 40 రోజులుగా పనులు నిలిచిపోయినప్పటికీ మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, యంజాల నర్సింహారావు, బెల్లంకొండ ఉపేందర్, పట్నం శ్రీశైలం, పట్నం వేణు, మల్ల రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్, కార్యదర్శి కొలిచెలిమి మల్లికార్జున్, మంగు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి వార్త

# ఆసరా పెన్షన్ల పెంపు కోసం మహాగర్జన

*: ఆత్మకూరు(ఎం), జూలై 13 ప్రభాతవార్త:*




కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల ప్రకారం దివ్యాంగుల పెన్షన్, ఆసరా పెన్షన్ దారుల కోసం ప్రభుత్వం హామీ ఇచ్చిన పెన్షన్ పెంపును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, వచ్చే ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో మహా గర్జన పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ వెల్లడించారు. మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఆసరా పెన్షన్ దారుల పోరాట సమితి సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంను నాయకులు దండు గోపాల్, జానకిల అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, విహెచ్ పిఎస్ జిల్లా కార్యదర్శి లోడి ధనుంజయ్య గౌడ్ లు పాల్గొని మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు అన్ని రకాలైన ఆసరా పెన్షన్ లను పెంచాలని డిమాండ్ చేస్తూ, జూలై 22 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన ఛలో పెన్షన్ దారుల జిల్లా సన్నాహక గర్జనకు పెన్షన్ దారులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ తెలుగు రాష్ట్రాల్లో పెన్షన్ లు పెరగడం వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పోరాటాల ఫలితమేనని, వికలాంగులను ఇంటి వాళ్లే భారంగా భావించి దూరం పెట్టిన వారికి భరోసాగా నేను ఉంటా అని మంద కృష్ణ మాదిగ పెన్షన్ పెరగాలని పోరాటం చేసిన గొప్పనేతని, పెన్షన్ లను పెంచాలని ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మానవతా కోణంలో ఆసరాలేని వారికి అండగా నిలవాలని అన్నారు. అనంతరం నూతనంగా విహెచ్ పిఎస్ వృద్ధుల, వితంతువుల ఆసరా పెన్షన్ దారుల పోరాట సమితి నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పిఎస్ ఆసరా పెన్షన్ దారుల సంఘం నాయకులు దండు యాదగిరి ముదిరాజ్, సంగి యాదమ్మ, ఏనుగు సత్తి రెడ్డి, కోడిత్యాల జనార్ధన్ గుప్త, ఏలూరి సిద్దిరాములు, ఏనూగు లక్ష్మా రెడ్డి, వస్తుపుల సోమయ్య మాదిగ, జమ్ముల నర్సి రెడ్డి, మద్దికుంట గోపాల్, తాడూరి సాయిలు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మందుల లింగ స్వామి మాదిగ, మేడి రామ్ లక్ష్మణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి.

*నాగారం జూలై 13ప్రభాతవార్త*

ఈ నెల 14 వ తేదీన తిరుమలగిరి మున్సిపాలిటీ లో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డులు పంపిణీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలి అని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు కడారి సోమయ్య అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మందుల సామేలు నేటి వరకు 15,000 కోట్ల అభివృద్ధి పనులు చేశారని ముఖ్యమంత్రి చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ చేయించ్నడ శాసనసభ్యులు గొప్పతనానికి నిదర్శనం అని అన్నారు.



# ఉచిత కంటివైద్య శిబిరం విజయవంతం

### ౯౦౦ మందికి ఉచిత వైద్య పరీక్షలు

*మర్రిగూడ,13జూలై,ప్రభాతవార్త:*

మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం కోమటిరెడ్డి సుశీలమమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 5వ విడత ఉచిత కంటివైద్య శిభిరానికి రిబ్బన్‌కట్‌చేసి,జ్యోతిప్రజ్వలన చేసి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారు.ఈ ఉచిత కంటివైద్య శిభిరంలో మర్రిగూడ మండల వ్యాప్తంగా 900మందికి వైద్యపరీక్షలు నిర్వహించి, వీరిలో 230మందికి కంటి ఆపరేషన్‌లు చేయల్సి ఉండటంతో వెంటనే 129మందిని హైద్రా బాద్ గచ్చిబౌలీలోని శంకరా కంటి ఆసుప



త్రికి ఆపరేషన్ కోసం తరలించారు.మిగిలిన 101మంది తరువాత పంపించనున్నారు. వైద్యశిభిరానికి హాజరైన వారందరికీ భోజన వసతి కల్పించారు.ఈ కార్యక్రమంలోఆయా గ్రామాల ప్రజలు, బాధితులు, నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.నాంపల్లి సిఐ రాజు ఆధ్వర్యంలో ఎస్ఐలు ఎం.కృష్ణారెడ్డి, రామ్మూర్తి,



శోభన్‌బాబు 35మంది పోలీస్‌సిబ్బందితో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

### ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి

*చింతపల్లి,13జూలై,ప్రభాతవార్త:*

నిబంధనలకు విరుద్ధంగా మద్యం సేవించి వాహనాలు నడిపిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి వాహనదారులను హెచ్చరించారు.ఆదివారం మండల పరిధిలోని మాల్,విటినగర్ హైద్రాబాద్-నాగార్జునసాగర్ హైవేపై వాహన తనిఖీలు నిర్వహించారు.గంజాయి,ఇతర మాదకద్రవ్యాలు అక్రమ రవాణా అరికట్టేలా చర్యలు తీసుకోవడంతోపాటు మద్యం సేవించి వాహనాలు నడపడం,నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం,వాహనాలకు సరైన రికార్డులు లేకపోవడం,పెండింగ్ చలానాలు,తదితరాలను



పరిశీలించారు.రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని,చలానాలు పెండింగ్ లేకుండా చెల్లించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాల తనిఖీలో(స్పెషల్ డ్రైవ్‌లో) 11మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగ్గా పెట్టుకోవాలని, కారు నడిపేవారు సీట్ బెల్టు పెట్టుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిచిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపినా,మైనర్లకు తల్లిదండ్రులు ద్విచక్రవాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపిస్తే భారీ జరిమానాతోపాటు కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు .కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,తదితరులు ఉన్నారు.

# పదవతరగతిలో ఉత్తమర్యాంకులు సాధించిన విద్యార్థులకు సన్మానం

*మర్రిగూడ,13జూలై,ప్రభాతవార్త:*

మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో 2024-25 విద్యాసంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆదివారం ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి నగదు బహుమతిని అందించి సన్మానించారు.మొదటిస్థానం సాధించిన విద్యార్థినికి రూ.15000,ద్వితీయస్థానం విద్యార్థినికి రూ.10వేలు,తృతీయస్థానం సాధించిన విద్యార్థినికి రూ.7500ల నగదు బహుమతి,,శాలువాలతో సన్మానించి,మెమొంటోలను ఎమ్మెల్యే అందజేశారు.అంతకుముందు నగదు బహుమతిని అందజేయడానికి విచ్చేసిన



ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి కెజిబివీ సిబ్బంది, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాల అంతా కలియతిరిగి పరిశీలించారు. విద్యార్థినిల సమస్యలను తెలుసుకున్నారు.విద్యార్థినిలు మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతుండటంతో తన సొంత డబ్బులతో గదుల నిర్మాణం, బాత్రూమ్‌లను నిర్మాణం చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వెంటనే పనులు మొదలు పెట్టాలని ఇంజనీర్లను ఆదేశించారు. దీంతో విద్యార్థినిలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

# ఉత్తమ సేవలందించిన గాను జాతీయస్థాయి అవార్డు..

*మఠంపల్లి జులై 13 ప్రభాతవార్త:*

వైద్య వృత్తిలో అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను డాక్టర్స్ డే సందర్భంగా ఢిల్లీలో ని ఇన్స్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ ఇండియా ప్రాంగణంలో ఆదివారం నాగార్జున సిమెంట్ పరిశ్రమ వైద్యాధికారి డాక్టర్ శ్రీహరికి జాతీయస్థాయి అవార్డు ను కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చేతుల మీదుగా అందుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య వృత్తిలో ఉండి గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో అనేక బ్లడ్ డొనేషన్ క్యాంపులు మరియు మెడికల్ క్యాంపులు నిర్వహించి మరియు 1566 బ్లడ్ బాటిల్స్ ప్రభుత్వ ఆసుపత్రులకు మరియు రెడ్ క్రాస్ సొసైటీ కి అందించిన గాను ఈ అవార్డును అందజేసినట్లు గుర్తు చేశారు వీరి వెంట ఈ కార్యక్రమంలో ఢిల్లీ ఎమ్మెల్యే డాక్టర్ అనిల్



గోయల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ దిలీప్ బన్సాలి ఐఎంఏ ఎక్స్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్ వి అశోకన్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో డాక్టర్ శ్రీహరి కి కమ్యూనిటీ సర్వీస్ జాతీయ అవార్డు వచ్చినందుకు నాగార్జున సిమెంట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ చక్రధర్ హెచ్ ఆర్ సతీష్. దస్తగిరి రెడ్డి. పరిశ్రమ ప్రతినిధులు ఉద్యోగులు అభినందించారు ఈ సందర్భంగా డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జాతీయస్థాయి అవార్డు రావడం గొప్ప వరం లాగా భావిస్తున్నానని ఇప్పటివరకు జిల్లా స్థాయి జాతీయస్థాయి రాష్ట్రస్థాయి 39 అవార్డులు వచ్చాయని గుర్తు చేశారు వైద్య వృత్తిలో నాకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు




## నారాయణరావు ఆశయసాధనకు కృషి చేయాలి



*చింతపల్లి,13జూలై,ప్రభాతవార్త:*

భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు,స్వాతంత్ర సమరయోధులు,మాజీ శాసన సభ్యులు ఉజ్జిని నారాయణరావు ఆశయ సాధనకు కృషి చేయాలని మునుగోడు మాజీ శాసన సభ్యుడు ఉజ్జిని యాదగిరిరావు అన్నారు.నారాయణరావు 9వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని సిపిఐ కార్యాయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజాకార్లకు వ్యతిరేకంగా స్వతంత్ర ఉధ్యమంలో పాల్గొన్న మహోననతనేత నారాయణరావు అన్నారు.మునుగోడు ఎమ్మెల్యేగా ప్రజలకు ఎనలేని సేవలు అందించారని ఆయన సేవలను గుర్తు చేశారు.నారాయణరావు ఆశయసాధనకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యుగందర్‌రావు,మండల కార్యదర్శి పోలె వెంకటయ్య,అంజల్‌రావు,కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి రాములు,లక్ష్మయ్య,మల్లేశ్,రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## 19నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

*కొండమల్లేపల్లి,13జూలై,ప్రభాతవార్త:*

దేవరకొండ యువనాయకుడు,మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కమారుడు రమావత్ హిమవంత్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 19 నుంచి గుమ్మడవెల్లి గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్‌టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ నాయకుడు షేక్ ఇస్మాయిల్ ఆదివారం తెలిపారు.టోర్నమెంట్‌కు పూర్తి ఆర్థికసహాయం అందిస్తున్న హిమవంత్‌కుమార్‌కు నిర్వాహకుల తరుపున ఇస్మాయిల్ కృతజ్ఞతలు తెలిపారు.మొదటి బహుమతిరూ.20,116,2వ బహుమతి రూ.15,116,మూడవ బహుమతి రూ.10,116లు అందించనున్నట్లు తెలిపారు.ఎంట్రీఫీజ్ రూ.800ఉంటుందని,టోర్నమెంట్‌లో పాల్గొనదలచిన టీంలు నిర్వాహకులు పి.మల్లేష్ ,సెల్ నెంబర్ 8790292272,చింటూ సెల్ నెంబర్ 970400612లను సంప్రదించాలని కోరారు.

## ఘనంగా రాజు జన్మదిన వేడుకలు



*కొండమల్లేపల్లి,13జూలై,ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి మండల పరిధిలోగల కోల్‌ముంతల్‌పహాడ్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు రమావత్ రాజు జన్మదిన వేడుకలు ఘనంగా కొండమల్లేపల్లి పట్టణంలో నిర్వహించారు.కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్‌చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్;యేకుల సురేష్,మాజీ ఎంపిటిసి ,బంజారాసంఘం అధ్యక్షుడు రామావత్ లాలునాయక్;జేమ్లా,మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు,బిసిసెల్ నాయకులు కోట్ల జగదీష్,నీలం శ్రీనివాస్ యాదవ్,స్వామి నందీశ్వర్,సీనియర్ నాయకులు ఉపేందర్,బక్కలయ్య, మాజీ సర్పంచ్ రాములునాయక్,బాల్ సింగద్,బచ్చనబోయిన అనిల్,గిరి,రమేష్‌నాయక్,వశీరామ్‌నాయక్,కృష్ణ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ సమస్యలను పరిష్కరించాలి



చిట్యాల, జులై 13, ప్రభాతవార్త

చిట్యాల మున్సిపాలిటీలోని పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. రాష్ట్ర రాజధానికి దగ్గరలో ఉన్న చిట్యాల పట్టణం అభివృద్ధిలో ఆగిపోయిందని, మున్సిపాలిటీ కావడంతో వేలాదిమంది ఉపాధి హామీ పనులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని అన్నారు. దారిద్ర నిర్మూలన కోసం ఏర్పడిన మెప్మా లాంటి శాఖలు కేవలం పొదుపు గ్రూపు నడపడానికి పరిమితం అయ్యాయని, స్వయం ఉపాధి కల్పించడంలో విఫలమయ్యారని దుయ్యపట్టారు. సమీప ఫ్యాక్టరీలో స్థానిక యువతకు ఉపాధి కల్పించకుండా నైపుణ్యం పేరుతో ఇతర ప్రాంతాల వారికి అవకాశం ఇస్తుండడంతో కృత్రిమ నిరుద్యోగ సమస్యలు పెరిగాయని అన్నారు. మున్సిపాలిటీలోని పలు కాలనీలలో వీధి దీపాలు, డ్రైనేజీ, రోడ్లు సరిగా లేవని అన్నారు. మున్సిపాలిటీ పేరుతో ఇంటి పన్నులు పెరిగాయని కానీ అభివృద్ధి మాత్రం కుంటుపడిందని ఆయన విమర్శించారు. మున్సిపాలిటీలోని తాగునీటి సమస్య పై త్వరలో పోరాడనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల గోపాల్ ప్రజాపతి, జిట్టా యాదయ్య, నాగిల్ల యాదయ్య, ఏనుగు నరసింహారెడ్డి, కృష్ణ, వేగి వెంకటరమణ, పాల రమేష్, శ్రీహరి, నరసింహాచారి, వేములకొండ వెంకన్న గౌడ్ తదితరులు ఉన్నారు.

## పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం.



కట్టంగూర్, జులై 13, ప్రభాతవార్త,

మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఆదివారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ పేదోడి సొంతింటి కల..కాంగ్రెస్ సర్కార్ తోనే సాధ్యం అని అన్నారు. ఆదివారం నాడు కట్టంగూర్ మండలంలోని పరడ, మునుకుంట్ల, ఈదులూరు, నారెగూడెం, నల్లకుంటబోల్, గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నకిరేకల్ నియోజకవర్గం కి 3500 ఇండ్లలను మంజూరు చేశారని, ఈ రోజు తెలంగాణ ప్రతి పేద వారికి ఇండ్లలను ఇస్తున్నామని తెలిపారు. గడిసిన 10 సంవత్సరాలో కెసిఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ ఇండ్లను ఇవ్వలేదని, నకిరేకల్ నియోజకవర్గంలో మరోక 3500 ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద వారి సంక్షేమ కోసం ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ప్రజలకు సన్న బియ్యం, 200 యునిట్ కరెంట్ ఇస్తున్నామని, 500 ఉచితంగా గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చినామని, తెలంగాణ ప్రజలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి రక్షణ కవచం లాగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, మాజీ సర్పంచులు గడుసు శంకర్ రెడ్డి, అయితగోని నారాయణ, మాజీ ఎంపీటీసీలు గట్టిగార్ల సత్తయ్య, చింత వెంకట నర్సు , అయితగోని నరసింహాగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, ముక్కామల శేఖర్, రెడ్డిపల్లి వీరస్వామి, గోశిక అంజన్ కుమార్, పోగుల చంద్రయ్య గౌడ్, బుచ్చాల వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంజమ్మ మృతికి రవీందర్ సంతాపం

కట్టంగూర్, జులై 13, ప్రభాతవార్త,

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు నర్సింగ్ దుర్గయ్య గౌడ్ పెద్దమ్మ అంజమ్మ దశదినకర్మ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పాల్గొన్నారు. అంజమ్మ చిత్రపటానికి దైద రవీందర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దుర్గయ్యగౌడ్, అంతటి శ్రీనివాస్, నమ్ముల సత్యనారాయణ గౌడ్, ఎరుకల శ్రీనివాస్, అంతటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుల ఆర్థిక సహాయం



చిట్యాల, జులై 13, ప్రభాతవార్త

తమతో పాటు చదువుకున్న చిన్ననాటి మిత్రుడు ఇస్మాయిల్ అనారోగ్యంతో మృతి చెందగా తోటి స్నేహితులు అందరూ కలిసి 66,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విద్య నేర్పిన గురువులతో ఆదివారం ఇస్మాయిల్ కుటుంబ సభ్యులను కలిసి ఇస్మాయిల్ కూతుర్ల పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ చేసిన బాండ్లను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. విద్యార్థులు ఇలాంటి సందర్భాలలో మానవతా దృక్పథాన్ని చూపడం హర్షనీయమని, ఈ సహాయం వారి స్నేహానికి, సాంఘిక బాధ్యతకు గొప్ప ఉదాహరణ అని ఉపాధ్యాయులు చంద్రశేఖర్, దొడ్డి రామ్మూర్తి లు అన్నారు.

## కోట శ్రీనివాసరావు మృతి పై మండలి చైర్మన్ సంతాపం

చిట్యాల, జులై 13, ప్రభాతవార్త

ప్రముఖ విలక్షణ నటుడు కోటా శ్రీనివాసరావు మృతి పట్ల శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కోటా శ్రీనివాసరావు మరణం తెలుగు ప్రేక్షకులకు, చిత్రసీమకు తీరనిలోటని అన్నారు.

## స్వయంభు కాళికామాత ఆషాడం మాస బోనాలు పండుగలు.....!!



ప్రభాతవార్త నకిరేకల్ జూలై 13

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో శ్రీస్వయంభు కాళికామాత ఆషాడ మాస బోనాల పండుగకి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మన అభివృద్ధి ప్రదాత మనందరి అభిమాన నాయకులు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం గారికి ఘనంగా స్వాగతం పలికిన గాజుల సుకన్య శ్రీనివాస్ ఆలయ కమిటీ, కాంగ్రెస్ పార్టీ వార్డు నాయకులు పెద్దలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొంది భక్తులనుద్దేశించి మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు కృపా కటాక్షం మన నియోజకవర్గ ప్రజల పైన ఉండాలని వర్షాలు సమృద్ధిగా పడి పాడిపంటలు బాగా పండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో పిల్లాపాపలతో కలకాలం వర్ధిల్లాలని కోరుకుంటూ ఆలయ అభివృద్ధి కోసం సహకరిస్తారని అన్నారు, ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్ పర్సన్ చెవుగోని రజిత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, గుడి ఆలయ చైర్మన్లు. వార్డ్ కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లను వాడుకలోకి తీసుకురావాలి

చిట్యాల, జులై 13, ప్రభాతవార్త



స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న మరుగుదొడ్లను వాడకంలోకి తీసుకురావాలని సిపిఐ చిట్యాల పట్టణ కార్యదర్శి ఎండి అక్బర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బస్టాండ్ లో ఉన్న మరుగుదొడ్లను ఆదివారం పట్టణ సిపిఐ నాయకులతో కలిసి పరిశీలించారు. జరిగినది. గత రెండు నెలలుగా తాళాలు వేసి ఉంచారని, మరుగుదొడ్ల వాడకం లేకపోవడంతో ప్రయాణికులు, మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చిట్యాల పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్, దేవేందర్ తదితరులు ఉన్నారు.




## మానవ హక్కుల అవగాహన శిక్షణ తరగతులు.




.!!ప్రభాతవార్త నకిరేకల్ జూలై13

మానవహక్కుల అవగాహన శిక్షణ తరగతులు నకిరేకల్ డిగ్రీ కళాశాల ఆవరణలో మానవ హక్కుల వేదిక ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగినవి ,ఈ కార్యక్రమానికి మానవహక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మానవహక్కుల వేదిక కార్యకర్తలకు హక్కులభావన చరిత్ర అనే అంశం పై అవగాహన కల్పించారు, అదేవిధంగా మానవహక్కుల వేదిక రాష్ట్ర నాయకులు గోసుల మోహన్ భారత రాజ్యాంగంలో పౌరుల ప్రాథమిక హక్కుల గురించి అవగాహన కల్పించారు. ఆయన ఈ సందర్భంగా మానవహక్కుల కార్యకర్తలు సమాజంలో పౌరులకు వారి హక్కుల గురించి తెలియపరుస్తూ వారిని చైతన్య పరచాలని అన్నారు. మానవహక్కుల వేదిక ఆంధ్ర మరియు తెలంగాణ సమన్వయ కమిటీ నాయకులు జీవన్ కుమార్ గారు మానవహక్కుల ఉద్యమాలు మరియు సమగ్ర హక్కులు దృక్పథం అనే అంశం మీద హక్కుల కార్యకర్తలకు అవగాహన కల్పించారు. మానవ హక్కుల వేదిక నాయకులు జి. హరికృష్ణ గారు సమాజసేవ మరియు పౌరుల కర్తవ్యం అనే అంశం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మానవహక్కుల వేదిక ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు అక్కెన పల్లి వీరస్వామి, నాయకులు జి. గురవయ్య, దశరథ, నంద్యాల హరిందర్ మధు లక్ష్మ్మల్ల, గడ్డం వెంకటరమణ, నంద్యాల సులోచన, జరీనా, మురళీకృష్ణ, ఉదయ్, సిహెచ్ కాశీరాం, ఎం శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



చిట్యాల, జులై 13, ప్రభాతవార్త

ఈనెల 10న మండలంలోని ఎలికట్టే గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మాద నరసింహ మృతి చెందాడని ఎస్ ఐ రవికుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలను ప్రకారం ఈ నెల 10న కట్టంగూర్ మండలంలోని ఇస్మాయిల్ పల్లి గ్రామానికి చెందిన మాద నరసింహ సెంట్రింగ్ పనిమిత్తంలో భాగంగా మునుగోడు నుండి నార్కెట్పల్లికి తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మండలంలోని ఎల్లికట్టె గ్రామం సమీపంలో అశోక్ లేలాండ్ వాహనం ప్రమాదవశాత్తు ఢీ కొట్టింది. తీవ్రమైన గాయం కావడంతో హైదరాబాద లోని కామినేని ఆసుపత్రి కి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ శనివారం రాత్రి మరణించాడని, మృతుని కుమారుడు హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# 42శాతం బీసీ రిజర్వేషన్లు 9వ షెడ్యూల్‌లో చేర్చాలి

**బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం నల్లగొండ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ నేలపట్ల చంద్రశేఖర్**



**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 13:** 42!! బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం నల్లగొండ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో బీసీ ఇంటలెక్చువల్స్ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఫోరం రాష్ట్ర చైర్మన్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి టి.చిరంజీవులు ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ నేలపట్ల చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42!! రిజర్వేషన్లకై కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, న్యాయపరమైన చిక్కులు ఎదురవ్వకుండా వెంటనే కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలే కాకుండా విద్య, ఉద్యోగాలలో కూడా బీసీలకు 42!! రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలన్నారు. గత అనుభవాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం జీవో ద్వారా రిజర్వేషన్ లు నిలబడవని, వెంటనే కేంద్రం మీద ఒత్తిడి తీసుకొచ్చి రిజర్వేషన్ల అంశాన్ని చట్టబద్దం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో బీసీలను ఆకర్షించేందుకు తాత్కాలికంగా తీసుకువచ్చే ఈ విధమైన ఆర్డినెన్సులు కోర్టులో నిలవవని, బీసీ సంక్షేమం, రిజర్వేషన్ల పరిరక్షి ంచాలంటే 9 వ షెడ్యూల్ మాత్రమే శరణ్యమని అన్నారు. అలాగే బీసీ ల కోసం నిరంతరం పోరాడుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంపై గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, దీనిని బీసీ సమాజంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసిఐఎఫ్ జిల్లా కోఆర్డినేటర్లు కాశయ్య గౌడ్, దొమ్మాటి అంజయ్య ప్రజాపతి, చామల చంద్రశేఖర్, ఆమంచి అంజయ్య, కంచనపల్లి షణ్ముఖాచారి, సిరసవాడ చంద్రం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డి39 కాల్వ ద్వారా ఉదయ సముద్రం రిజర్వాయర్ నుండి సాగు నీటి విడుదల

**ఇరిగేషన్ ఏఈ అలీం, వర్క్ ఇన్స్పెక్టర్ మంజుల వెల్లడి**



**నల్గొండ రూరల్ మండలం జూలై 13, ప్రభాతవార్త:** నల్గొండ, తిప్పర్తి మండలాల్లో వరి, ఇతరత్రా పంటల సాగుకు ఉదయ సముద్రం రిజర్వాయర్ డీ39 కాలువ ద్వార ఇరిగేషన్ ఏఈ హాలీం, వర్క్ ఇన్స్పెక్టర్ మంజుల ఆదివారం స్థానిక రైతులతో కలిసి సాగునీటి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డి39 కాల్వ కింద వ్యవసాయ సాగు చేస్తున్న రైతులు అభ్యర్థన మేరకు రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు వరి, ఇతరత్రా పంటల సాగుకు ఆలస్యం అవ్వడంతో మంత్రి ఆదేశాల మేరకు సాగు నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఖాజీ రామారం మాజీ సర్పంచ్ షేక్ షబ్బీర్ బాబా మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు, రైతు రాజ్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, వారికి ఎల్లవేళలా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటూ వారిని ప్రోత్స హిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందనపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు పెద్ది గోవర్ధన్, తిప్పర్తి మండల కాంగ్రెస్ నాయకులు పాశం జనార్దన్ రెడ్డి, రైతులు దూదిమెట్ల ఆంజనేయులు, సుంకరి ఎల్లయ్య, చింత లింగయ్య, దండంపల్లి సైదులు, కొప్పుల నరసింహ, గోలి కృష్ణ, బొడ్డుపల్లి రాజేష్, చింత రవి, కస్పరాజు రవి, వలిశెట్టి శ్రీను, పలు గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే రేవంత్ సంకల్పం చారిత్రాత్మకం



***హాలియా, ప్రభాతవార్త, జూలై 13:***

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే రేవంత్ సంకల్పం చారిత్రాత్మకం మని టేక్ ఎ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కట్టబోయిన అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన నివాసం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ లకి స్థానిక సంస్థ ఎన్నికల లో 42 శాతం అమలుకు తెలంగాణ పంచాయతీ చట్టం 2018 సెక్షన్ 243డీ (6) ఆర్డినేన్స్ ద్వారా సవరణ చేసిరిజర్వేషన్స్ అమలు చేయాలని కసరత్తు చేయడం అభినందించదగ్గ విషయమని రిజర్వేషన్స్ అమలులో కోర్టులో ఏమైనా న్యాయపరమైన సమస్యలు ఎదురైతే ఎదుర్కొనాడానికి అన్ని పార్టీలు సహకరించి బీసీ ల అభివృద్ధి కి సహకరించాలని కోరారు. ఈ నెల 21 నుండి జరగనున్న పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్స్ బిల్లును ఆమోదించి తీరిశి ప్రభుత్వం బీసీల పట్ల తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అదే విధంగా బీసీ ల 42 శాతం రిజర్వేషన్ అంశాన్ని శ్రీ షెడ్యూల్ లో చేర్చి ఆమోదించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం లో పొందుపరిచిన అంశం జనాభా ధమాషాల రిజర్వేషన్స్ అమలుకు తెలంగాణ లో బీసీ జనాభా 56 శాతం పై చిలుకు కావున కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న డిమాండ్ న్యాయపరమైనది అని తెలియజేశారు.

## విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కిషన్ గుండెపోటు గురై మృతి

***నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూలై 13***



విజయపురి పోలీస్ స్టేషన్ లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న కిషన్ హఠాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది విధి నిర్వహణకు వెళ్లేందుకు ఇంటి నుంచి బయలుదేరిన కిషన్ మార్గమధ్యలో గుండె నొప్పి రావడంతో తానే స్వయంగా సమీపంలోని కమల నెహ్రూ హాస్పిటల్ కి వెళ్లాడు. అయితే అక్కడ చికిత్స పొందుతూ. కొద్దిసేపటికే మృతి చెందినట్లు సమాచారం. ఈ సంఘటనతో విజయపురి పోలీస్స్టేషన్లో విషాదఛాయలు అలుముకున్నాయి

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు నల్లగొండ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలి



**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 13 :** భారతీయ జనతా పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించి మొట్ట మొదటిసారిగా సోమవారం సొంత ఉమ్మడి జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచంద్ర రావు గారు నల్లగొండ జిల్లా కేంద్రంలో పర్యటించనున్నారని బిజెపి వన్ టౌన్ అధ్యక్షులు గడ్డం మహేష్ కోరారు. బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో స్వాగతం తెలుపుతూ వారిని గౌరవ ప్రదంగా స్వాగతించేటందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని అనంతరం చిన్న వెంక రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం లో పాల్గొనున్నారన్నారు. వారి సమక్షంలో బిజెపిలోకి పెద్ద ఎత్తున బిజెపిలో చేరికలు జరగబోతున్నాయనీ, బిజెపి, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# నల్లగొండ వార్త

## నేడు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం



***హాలియా, ప్రభాతవార్త, జూలై 13:***

టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశాన్ని సోమవారం హాలియా లోని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ నివాసంలో నిర్వ హిస్తున్నట్లు అనుముల మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు నోములభగత్ మరియు ఆప్కాబ్ మాజీ చైర్మన్ ఎడవెల్లి విజేందర్ రెడ్డి హాజరు కానున్నారు. కావున మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు మరియు ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

## ఓపెన్ పదవ, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

**హాలియా, ప్రభాతవార్త, జూలై 13:** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టి ఓ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్ , ఇంటర్ అడ్మిషన్ పొందేందుకు అవకాశం కలదని హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు గుండ కృష్ణమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువు మధ్యలో ఆపేసిన వారు,ఆర్థిక ఇబ్బందులతో రెగ్యులర్ చదువు కొనసాగించలేని వారు ఓపెన్ టెన్త్ తీసుకోవడానికి అవకాశం ఉన్నదని, టెన్త్ క్లాస్ పాస్ అయిన వారు ఓపెన్ ఇంటర్ చేసుకునే అవకాశం ఉన్నదని తెలిపారు. కోర్సులు ఎం ఈ సి, సీఈసీ , హెచ్ ఈ సి ఇంగ్లీషు మీడియం మరియు తెలుగు మీడియం కలదని, ఇంటర్ ఒక సంవత్సరంలో పూర్తిచేసుకునే అవకాశం ఉందన్నారు. ఓపెన్ టెన్త్ ఇంటర్ అడ్మిషన్స్ పొందాలనుకునేవారు 9010750686 ఫోన్ నెంబర్ను సంప్రదించాలని కోరారు. అప్లికేషన్ కొరకు కావలసిన సర్టిఫికెట్లు పదవ తరగతి కొరకు టి సి, కులం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, ఫోటోలు ఇంటర్మీడియట్ కోసం పై సర్టిఫికెట్లతో పాటు పదవ తరగతి మెమో తీసుకురావాలని తెలిపారు.

## ఈనెల 15న ఆర్యవైశ్య సంఘం రాజకీయ సదస్సు

**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 13 :** ఈనెల 15న జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం భవనంలో ఆర్యవైశ్య సంఘం రాజకీయ సదస్సు ను నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు తేలు కుంట్ల చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శెట్టి శ్రీనివాస్, ఆర్య సంఘం మహిళా విభాగం అధ్యక్షు రాలు నాంపల్లి భాగ్య ను ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయాలనుకున్న ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ అభిప్రాయాలను చర్చించవచ్చు అని ఆసక్తి ఉన్న అభ్యర్థుల జాబితా సమావేశంలో రూపొందించనున్నామని తెలిపారు .ఈ సమావేశాన్ని ముఖ్యమైన సమావేశం గా భావించి ఆర్యవైశ్య సంఘం మాజీ ప్రజా ప్రతినిధులు ఎంపీపీలు, జడ్పిటిసిలు మున్సి పల్ చైర్మన్లు ఎంపీటీసీలు సర్పంచులు వివిధ మండలాల ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు హాజరై తమ అభిప్రాయాలను చెప్పుకోవాలని ఆయన కోరారు .రాబోయే ఎన్నికలలో ఆర్యవైశ్యుల ప్రాతినిధ్యాన్ని పెంచడానికి తమ సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.

## ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**నల్లగొండ ప్రభాతవార్త జూలై 13 :** నల్గొండ జిల్లా జ్యూడిషల్ ఉద్యోగుల సంఘం అసోసియేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు గా నూతనంగా రెండవసారి ఎన్నిక కాబడిన మాతంగి వీరబాబు, ప్రధాన కార్యదర్శి శ్రీ లతీఫ్, జ్యూడిషల్ డిపార్ట్మెంట్ సంఘ కార్యవర్గ సభ్యులందరికీ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ అధ్యక్షులు కార్యదర్శులుకు, సంఘ సభ్యులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు కందుల విజయ్ కుమార్ జిల్లా కో కన్వీనర్ వినోద్ చారి, రాష్ట్ర కార్యదర్శి కామల్ల నరేష్, సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్, జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న, జిల్లా ఉపాధ్యక్షులు కాసర్ల లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు లేని ఊరు...పిట్టలగూడెం

**దారి చూపాలని 30 ఏళ్ల ఎదురుచూపు -ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు రాలే.**

**త్వరలోనే గ్రామ సందర్శన చేసి అన్ని సమస్యలు పరిష్కరిస్తానన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య.**

రాజాపేట, జులై 13 ప్రభాతవార్త

స్వాతంత్ర భారతంలో పల్లెలే పట్టు గొమ్మలు... పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యమంటారు. 78 ఏళ్ల రాజ్యాంగ భారతావనిలో గ్రామానికి రోడ్డు లేకపోవడం దురదృష్టకరం. యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం నెమిల మధిర గ్రామమైన పిట్టలగూడెం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నది. గ్రామానికి వెళ్లేందుకు ప్రధాన సమస్య రోడ్డు. బీటీ రోడ్డు కాదు మామూలు రోడ్డే లేదు. నెమిల



గ్రామం నుంచి మూడున్నర కిలోమీటర్లు రోడ్డు వేయాల్సి ఉన్నది. రెండున్నర కిలోమీటర్లు నక్షపానాది ఉండగా కిలోమీటర్ పట్టా భూమిగా ఉన్నది.ఏళ్ల తరబడి సమన్వయంతో చేసుకున్న మార్గముగా నడక బాట, తర్వాత బండ్ల బాటగా కొనసాగుతున్నది. ఎస్ టి సుగాలిస్ సామాజిక వర్గానికి చెందిన 70 కుటుంబాలు ఉండగా 100 మంది ఓటర్లు ఉన్నారు. ప్రాథమిక పాఠశాల ఉండగా ఇద్దరు టీచర్లు, ఒక అంగన్వాడీ స్కూల్ టీచర్, ఆయా ఉన్నారు. అభివృద్ధిలో అక్షరాస్యత లో అన్నిటిలో వెనుకంజలో ఉన్నారు. మహిళా సంఘం లో కూడా సభ్యులుగా లేరు. 50 మంది మహిళల్లో ఒకే ఒక మహిళ ఆరవ



తరగతి చదవగా ఇద్దరు యువకులు మాత్రమే ఇంటర్ వరకు చదివారు. చదువు పట్ల ఇప్పుడిప్పుడే కొందరికి అవగాహన కలిగి పాఠశాలకు హాస్టళ్లకు వెళ్తున్నారు. ఆస్పత్రికి పోవాలన్న చదువుకోవాలని ఇతర ప్రదేశాలకు పోవాలన్నా దారి సమస్య ఎదురవుతున్నది. మోటార్ సైకిల్, ఎక్సెల్ మీద తప్ప కార్లు, బస్సులు పోలేని విధంగా దారి ఉన్నది. అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఆసుపత్రికి పోవాలాంటే గర్భిణీలు, రోగులు దేవుడు మీదే భారం మోపుతున్నారు. ఎమర్జెన్సీ అయితే ఆశలు వదులు కోవాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టార్పాన్ కవర్లు కట్టిన గుడిసెల్లోనే నివాసం పిట్టలగూడెంలో 70 కుటుంబాలు ఉండగా 2005లో నిర్మించిన 24 మాత్రమే స్లాబ్ ఇండ్లు ఉన్నాయి. గుంజలు సాయంతో తాటాకు పందిర్లు, 36 గుడిసెలు టార్పాన్ కవర్లు కట్టుకొని అందులోనే నివాసం ఉంటున్నారు. ఉపయోగకరమైన వస్తువులు దాచి పెట్టుకోవడానికి కూడా వారి వాహనాలు బాక్స్ లనే వాడుతున్నారు. ఇందిరమ్మ ఇండ్లు రాలే.. 50 కుటుంబాలు ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుంటే గ్రామంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు కాలేదని ఆవేదన చెందుతున్నారు. అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా పిట్టల గూడెం లోనే మంజూరు కాకపోవడంతో మేము ఉన్నామా? లేమా?



మాకు ఓట్లు ఉన్నాయి మమ్మల్ని గుర్తించండి! అని గ్రామస్తులు అంటున్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని చెబుతున్న మాటలు ఈ ఊరిలో అమలు కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక కోటా లో ఇండ్లు మంజూరు చేయాలని, గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా అధికారులు చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు. ఒకే కుటుంబం మొదలుకొని పిట్టలగూడెం గ్రామానికి ఒకే కుటుంబంగా మొదలు తుమ్మల రామోజీ 40 సంవత్సరాల క్రితం వలస వచ్చారు. ఆ తర్వాత కొంచెం కొంచెం బంధువులంతా జమ అయ్యి గుడిసెలు నివాసం ఏర్పాటు చేసుకుని శాశ్వతంగా 70 కుటుంబాల వరకు జమ అయ్యారు. రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, ఓటర్ కార్డులు ఉన్నాయి. ఆరుగురికి ఆసరా పెన్షన్లు కూడా వస్తున్నాయి. వేట వారి ప్రధాన జీవన ఆధారం. వాటి మీదనే ఆధారపడి జీవిస్తూ ఉండగా ప్రస్తుతం కొందరు సీజనల్ వ్యాపారం చేస్తున్నారు. మామిడి తోటలు గుత్తా పట్టడం, పండ్ల వ్యాపారం, మొక్కజొన్న కంకులు కాల్చి అమ్మడం చిరు వ్యాపారాలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. చద్దన్నమే వారికి పరమాన్నం పిట్టలగూడెం గ్రామస్తుల ఆహారం జీవన విధానం కూడా విచిత్రంగానే ఉన్నది. ఉదయం వండిన గంజిని దాచిపెట్టి సాయంత్రం వండిన అన్నము ఆ గంజిలో వేసుకొని తింటారు. పులియబెట్టిన ఆహారం తిని పెద్దల కాలం నుంచి వచ్చిన ఆహారాలవాట్లను



కొనసాగిస్తున్నారు. మంచి బ్యాక్టీరియా తయారు కావడానికి పులియపెట్టిన ఆహారం మానవ శరీరానికి ఎంతో మేలు అని ఇప్పుడు డాక్టర్ ఖాదర్ వలీ లాంటి సిరిధాన్యాల నిపుణులు సూచనలు ఇవ్వడం ప్రచారం చేయడం వింటూ ఉన్నాము. ఎక్కువమంది కట్టెల పొయ్యినే వంటలకు ఉపయోగిస్తున్నారు. కొందరికి మాత్రం నిత్యం ఏదో రకమైన మాంసం లేనిదే ముద్ద దిగదు అంటున్నారు. ఎన్నికలప్పుడే దారి మాట... పిట్టలగూడెం గ్రామంలో ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రం నాయకులు అందరూ దారి గురించి మాట్లాడుతారని గ్రామస్తులంటున్నారు. సర్పంచ్,ఎంపీటీసీ, జెడ్పిటిసి, ఎమ్మెల్యే, ఎంపీ ఏ ఎన్నికలు వచ్చినా ఉపన్యాసాలు దంచి కొట్టడం ఓట్లు వేసుకున్నాక అటువైపు చూడకపోవడం తంతు కొనసాగుతూ ఉన్నదని గ్రామస్తులు అంటున్నారు. అధికారులను ప్రజాప్రతినిధులను కలిసి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న దారి సమస్య తీర్చడం లేదని అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే బీటి రోడ్డు మంజూరు చేయాలని వేడుకుంటున్నారు. త్వరలోనే గ్రామ సందర్శన చేసి సమస్యలన్నీ పరిష్కరిస్తా : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య...... పిట్టలగూడెం గ్రామాన్ని త్వరలోనే సందర్శించి సమస్యలన్నీ స్వయంగా అడిగి తెలుసుకుని పరిష్కారం చేయనున్నట్లు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఇటీవల రాజపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు.

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం

ఆలేరు జులై 13 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిదని, పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం ఆలేరు మండలం మంతపురి గ్రామం లో గ్రామానికి చెందిన పల్లె శ్రీనివాస్ గౌడ్ కు ఇటీవల టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవ్వడంతో ఆత్మీయ సమ్మేళనం సన్మాన సభలో మాట్లాడుతూ మంతపురి గ్రామం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని, గ్రామాన్ని దత్తత తీసుకొని, పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకొని ప్రతి ఒక్కరికి రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తానని, మండలంలో మోడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని



పేర్కొన్నారు.స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆమోదించడం కాకుండా విద్యా ఉపాధి అవకాశాల్లో రేవంత్ రెడ్డి ఒక రెడ్డి బిడ్డ అయినా బీసీలకు పెద్దపీట వేశారని ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ దక్కిందని. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ముందుకు సాగుతుందని ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని అన్నారు.అనంతరం టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు పల్లె శ్రీనివాస్ గౌడ్, జనగాం ఉపేందర్ రెడ్డి కి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో డీసీసీ అధ్యక్షులు ఆడేం సంజీవ రెడ్డి, ఏ ఎం సీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎల్లంల సంజీవరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, ఏ ఎం సీ డైరెక్టర్ సత్యం, రాష్ట్ర ఓ బి సీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, మాజి ఎంపీటీసీ అరె ప్రశాంత్, మాజి ఎంపీపీ గంధ మల్ల అశోక్, వట్టిపల్లి శ్రీనివాస్,కుళ్ళ నర్సింహులు,పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కాంగ్రజ్ వెంకటేశ్వర్లు రాజు,మల్లెల శ్రీకాంత్, గ్రామ శాఖ అధ్యక్షులు నోముల చంద్రశేఖర్, మండల నాయకులు కోరుటూరి సత్తిష్, కర్రే అజయ్, పల్లె శ్రీనివాస్,పెరపు స్వామి, బాలు, జహంగీర్, అఖిల్,కస్తూరి వెంకటేష్ పాల్గొన్నారు

## పేదలకు అండగా బీర్ల ఫౌండేషన్ సేవలు

ఆలేరు జులై 13 ప్రభాతవార్త



ఆలేరు మండలం శర్బనాపురం గ్రామానికి చెందిన బోడ మల్లయ్య అనారోగ్య రీత్యా రోజు బయోప్యాప్ మిషన్ రోజు వాడాలని డాక్టర్ల చెప్పడంతో మిషన్ కొనడానికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని కలిసి సమస్య చెప్పగా వెంటనే స్పందించిన ఆయన మిషన్ కొనడానికి 25000/ రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి పేద కుటుంబానికి అండగా బీర్ల ఫౌండేషన్ ఉంటుందని, విద్య, వైద్యం, పేదింటి ఆడపిల్ల పెళ్లికి పెళ్లి కనుక లకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఫౌండేషన్ ముందుకు సాగుతుందని, అంతేకాకుండా పేదలకు ఎలాంటి కష్టమొచ్చినా బీర్ల అనిత సారథ్యంలోని బీర్ల ఫౌండేషన్ అండగా ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం బోడ శ్యామల,శర్బానపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మరియ బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాదల్ మండల అధ్యక్షుడు సైదాపురం సురేష్, గ్రామశాఖ అధ్యక్షుడు బుగ్గ నరేష్, మండల నాయకులు నాయకులు బుగ్గ నవీన్, బోడ నరేష్, సీత సత్యనారాయణ, బోడ నర్సింహులు తదితరులు ఉన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

గరిడేపల్లి జూలై 13 ప్రభాతవార్త

రాయినిగూడెం గ్రామంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామాంజిగౌడ్ మాజీ ఎంపీటీసీ బాల్దూరి సందీప్ లు ఆదివారం పంపిణీ చేశారు,రాచమల్ల సావిత్రి 60000 రూపాయలుకోల నిర్మల 60000 రూపాయలుగుండు స్వాతిక్ గౌడ్ 96000 రూపాయలుగూడేపూ నీలమ్మ 40000 కారంగుల స్వాతి 26500 రూపాయలుఎల్లావుల ఇస్తారయ్య 23000 రూపాయలుకట్టేకోల మనషా 20000 రూపాయలుగుండు సీతయ్య 24000 రూపాయలుగుండు వేంకటేశం 18000 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండు గురవమ్మ గురవయ్య గరిడేపల్లి మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు గుండు గురవయ్య యూత్



అధ్యక్షుడు గుండు అశోక్ నియోజకవర్గ యూత్ నాయకుడు గుండు నరేష్, సిపిఎంగ్రామ కార్యదర్శి దోసపాటి సుధాకర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు గుండు సైదులు అమరారపు కర్ణాకర్ అమరారపు బాబు గుండు మహేష్ మేకపోతుల రాంబాబు కోల నాగరాజు పాషం పుల్లయ్య కట్టకోల కోటేష్ కోల నగేష్ కారంగుల మురళి బాలు గూడేపూరి గోపి రాచమల్ల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## సైదులు కుటుంబానికి చేయూత

గరిడేపల్లి జూలై 13 ప్రభాతవార్త

కల్మలచేరువు గ్రామానికి చెందిన ట్రాక్టర్ మెస్త్రి షేక్ సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ట్రాక్టర్ ఓనర్ ల యూనియన్ ఆధ్వర్యంలో 106000 ఆయన కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు, సైదులు కుటుంబానికి మాజీ సర్పంచ్ మూలగుండ్ల విజయ సీతారాం రెడ్డి 100 కెలోల బియ్యం అందజేశారు,.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయ సీతారాం రెడ్డి,మాజీ ఎంపీటీసీ గుండ్ల సత్యనారాయణ రెడ్డి,మీసాల యోహాన్,యెడవెల్లి చంద్రశేఖర్ రెడ్డి,బచ్చలకూరి కృష్ణప్రసాద్, బొల్లగాని నాగేష్,అమరవరపు బాబు, రాములు,సుధాకర్,బొల్లగాని సైదులు,పొట్టేపంగు హుస్సేన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు




# ఆస్తి ఇవ్వకుంటే హత మారుస్తామంటున్నారు ఆదుకోండి

## వృద్ధ దంపతుల ఆవేదన.

మిర్యాలగూడ. జూలై 13 ప్రభాతవార్త:


అనారోగ్యంతో అచేతన స్థితిలో ఉన్న అభాగ్యులమైన మాకు అండగా ఉండి ఆదరించాల్సిన అయినవారైనా కన్నకొడుకే తనకు ఆస్తి ఇవ్వకుంటే హత మారుస్తామంటూ మానసికంగా వేధిస్తున్నారంటు వృద్ధ దంపతులు మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ని ఆశ్రయించారు. వివరాల్లోక్కెతే వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన గగ్గనపల్లి అనసూయమ్మ, బుచ్చిరెడ్డి అనే వృద్ధ దంపతులు తమకున్న 931ఎకరాల భూమిలో తన ఇద్దరు కుమారులకు మూడు ఎకరాల 10 గుంటలు చొప్పున పంపిణీ చేసి, రిజిస్ట్రేషన్ చేశామని, మా పోషణార్థం మూడు ఎకరాల 11 గుంటలు ఉంచుకోగా మమ్మల్ని ఇద్దరు కొడుకులు సరిగా చూసుకోకపోవడంతో చిన్న కుమారుడి కొడుకు అయిన దిలీప్ రెడ్డి వద్ద తాము ఉంటున్నట్లు తెలిపారు. తమకు అతనిపై నమ్మకం కుదిరి అట్టి భూమిని అతని పేరు రిజిస్ట్రేషన్ చేయగా అది మనసులో పెట్టుకొని మా పెద్ద కుమారుడు శ్రీనివాస్ రెడ్డి అతని భార్య మణిమాల వారి కుమారుడు సందీప్ రెడ్డి వృద్ధుల మైన తమపై కక్షగట్టి గతంలో తనను శారీరకంగా వేధించడంతో ఉన్నతాధికారులను కలిసి మొరపెట్టుకున్నట్లు తెలిపారు. తనను శారీరకంగా హింసించిన ఘటన గతంలో పలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో స్పందించిన ఉన్నతాధికారులు వారిపై కేసు



పెట్టారు. అ ది మనసులో పెట్టుకున్న మా పెద్ద కుమారుడు, అతని భార్య, వారి అనుచరులు మా పై కక్ష కట్టి మానసికంగా వేధిస్తూ తన మనవడి పేరున చేసిన భూమి రిజిస్ట్రేషన్లు తిరిగి తమ పేరున చేయాలని, లేకుంటే మీ అంతు చూస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలిపారు. వృద్ధాప్యంలో ఉన్న తమ పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నామని, దానికి తోడు వారి వేధింపులు, బెదిరింపులతో మానసిక ఇబ్బందులు అనుభవిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయమై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, రాష్ట్ర డిజిపి, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

మిర్యాలగూడ. జూలై 13 ప్రభాతవార్త



మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మిర్యాలగూడ లో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎంపీ పదవిని త్యాగం చేసిన ఉద్యమ నేత, పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజగోపాల్ రెడ్డి అని, ఆయనకు మంత్రి పదవి ఇస్తే తెలంగాణలోని దళిత పేద వర్గాలకు చేయూతనందించే గొప్ప వ్యక్తిగా నిలుస్తాడని పేర్కొన్నారు.

# సీఎం సభకు ఏర్పాటు పూర్తి



తిరుమలగిరిజూలై 13 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కొత్తరేషన్ కార్డుల పంపిణీని తుంగతుర్తి నియోజకవర్గం నుంచే ప్రారంభిం చనున్నారు. ఈ క్రమంలో లక్ష మందితో భారీసభకు ఎమ్మెల్యే మందుల సామేలు ఏర్పాట్లుచేస్తున్నారు. ఈ సభకు ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు ఉత్తమం కుమార్ రెడ్డి. కోమటిరెడ్డి వెంకట్రెడ్డితో పాటు పలువు రు మంత్రులు, ఎమ్మెల్యేలందరూ హాజరుకానున్నారు.కొన్నేళ్లుగా తెల్లరేషన్ కార్డుల కోసం ఎదురుచూ స్తున్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం నేడు కార్డు లను పంపిణీ చేయనుంది. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో ని తిరుమలగిరి నుంచి సీఎం రేవంత్రెడ్డి ప్రారంభిం చనున్నారు. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు సభా ప్రాంగణంలో ఇప్ప టికే వేదికలను సిద్ధం చేశారు. లక్ష మందితో ప్రతిష్టాత్మకంగా సభను నిర్వహించేందుకు ఎమ్మెల్యే మందుల సామేల్ కృషి చేస్తున్నారు. తొలిసా రిగా తుంగతుర్తికి సీఎం వస్తుండటం, కొత్త రేషన్కార్డుల పంపిణీ చేపడుతుండటంతో సభపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సా హం నెలకొంది.కొత్తకార్డులు 24 వేలు.జిల్లాలో కొత్తగా 24,082 రేషన్కార్డులను లబ్ధిదారు లకు అందజేయనున్నారు. ఇప్పటివరకు 3,26,057 రేషన్కార్డులు ఉండగా కొత్తకార్డుల కోసం 32,641 అర్జీ లు వచ్చాయి. ఈ రిజర్వాయర్తో భూగర్భజలాలు పెరిగి తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్, అర్వపల్లి, తిరుమలగిరి మండలాల్లోని గ్రామాల్లో సాగునీటి లభ్యత పెరగనుంది. పాలకుర్తి నియోజకవర్గం చెన్నూరు నుంచి దేవాదుల ప్రాజెక్టు ద్వారా కాల్వలు తీసి సాగునీటి లభ్యత తీసుకురావాలని కోరనున్నారు. ఇప్పటికే 80 ఎకరాల భూసేకరణ పూర్తయ్యింది. మరో 100 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉంది. దీనికి కూడా నిధులు మంజూరు చేయాలని సీఎంను కోరే అవకాశముంది. వీటితో పాటు డిగ్రీకళాశాల, ఫైర్స్టేషన్, బస్సుడిపో, 30పడకల ఆసుపత్రి నిర్మించాలని లు కోరుతున్నారు. సీఎం వెళ్ళినతుంగతుర్తి నియోజకవర్గానికి వరాలు జల్లుకు ఉంది. సభ సాయంత్రం 3గంటలకు జరుగుతుందని ఆ పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు. ఈ సభతో తుంగతుర్తి నియోజకవర్గానికి అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందని ఇటు ప్రజలలో ఇటు రాజకీయ నాయకులలో చర్చ జరుగుతుంది ముఖ్యమంత్రి వచ్చి ఏ వరాలు కురిపిస్తాడో ఏం జరుగుతో మరో కొన్ని గంటలు వేచి చూడవలసింది.

## సీఎం సభను విజయవంతం చేయాలి.

నాగారం జూలై 13ప్రభాతవార్త

ఈ నెల 14 వ తేదీన తిరుమలగిరి మున్సిపాలిటీ లో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డులు పంపిణీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలి అని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు కదిరి సోమయ్య అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మందుల సామేలు నేటి వరకు 15,000 కోట్ల అభివృద్ధి పనులు చేశారని ముఖ్యమంత్రి చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ చేయించ్చడ శాసనసభ్యులు గొప్పతనానికి నిదర్శనం అని అన్నారు.

## .గాదరి కిశోర్ పై చేసిన అనుచిత

## వ్యాఖ్యల ను తీవ్రంగా ఖండించిన బి ఆర్ఎస్ పార్టీ

తుంగతుర్తి. జూలై 13.ప్రభాతవార్త

ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ పై జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ చేసిన ఆరోపణలు ఖండిస్తున్నామని బి ఆర్ ఎస్ మండల పార్టీఅధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు.. ఒకసారి గతాన్ని గుర్తు చేసు వేసుకోవాలని అన్నారు. నీ ఊకదంపుడు ఉపన్యాసాలకు బెదిరిస్తే బెదిరేది లేదని బి ఆర్ ఎస్ పార్టీ గుర్తు చేస్తున్నామని అన్నారు . కరువుతో అల్లాడుతున్న తుంగతుర్తి ప్రాంతానికి కాళేశ్వరం జలాలు ఇవ్వమని ముఖ్యమంత్రి ని ప్రతిపక్ష్యం గా డిమాండ్ చేయడం తప్పా. అంతలోనే మీకు అంత ఉలికి పాటు ఎందుకని అంటు మీరు మా మాజీ కిశోర్ అన్న పై చేసిన తప్పుడు ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు.ఈ సమావేశం లో బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గోపగాని రమేష్ ,మట్టిపెల్లి వెంకట్ ,గుడిపాటి వీరయ్య. ,సోమేష్ ,తడకమళ్ల రవికుమార్, విజయ్ నాయక్, పాల్గొన్నారు

## కాళేశ్వరం జలాలు విడుదల చేయాలి

నాగారం జూలై 13ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు కాళేశ్వరం జలాలు విడుదల చేసి నియోజకవర్గంలో అడుగు పెట్టాలి బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య అన్నారు.ఆదివారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్స రాల కాలం లొ ఈ నియోజకవర్గన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి కాళేశ్వరం జలాలను తెచ్చి తుంగతుర్తి ప్రాంతాన్ని సస్యాష్యామలం చేసిన ఘనత డా గాదరి కిషోర్ కుమార్ ది అన్నారు. అన్యాయలు అక్రమాలు భూకబ్జాలు చేసిన ఘనత కాంగ్రెస్ నాయకులదే అన్నారు.అలాంటి నాయకుడి పై అవాకులు చేవాకులు పేలితే ఎట్టి పరిస్థితిలలో సహించబోమని ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తునా న్నామన్నారు.చెవిటి వెంకన్న వ్యవసాయ కమిషన్ సభ్యుడుగా ఉండి రాజకీయాలు మాట్లాడడం సరికాదన్నారు ఈ విషయం పై అవసరమైతే గవర్నర్ కు పిర్యాదు చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి ఉపాధ్యక్షులు దోమల బాలమల్లు యూత్ అధ్యక్షులు ఈదుల కిరణ్ నాయకులు చిప్పలపల్లి చిరంజీవి తీగుళ్ల ప్రశాంత్ గ్రామ శాఖ అధ్యక్షులు కన్నెబోయిన మల్లేష్ ఎల్క సైదులు తీగుళ్ల యాదగిరి నాగార్జున్ చిరంజీవి బుర్ర సురేష్ రెడ్డి ఆవుల బాను దేవరకొండ మురళి తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి



తిరుమలగిరి జూలై 13 ప్రభాతవార్త

నేడు జరిగే తిరుమలగిరి మండలంలోని తుంగతుర్తి నియోజకవర్గం లో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన పురస్కరించుకొని తిరుమలగిరిలో సభ స్థలిని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సభకు సుమారు లక్ష మంది తరలి రానున్నందున అందుకు తగినట్లుగా భారీగా ఏర్పాట్లు ఉండాలన్నారు. ముఖ్యమంత్రితో పాటు ఇతర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులురానున్న సందర్భంగా అందుకనుగుణంగా ప్రత్యేకదారి సూర్యాపేట ఆర్డీవో వేణుమాదవరావు పకడ్బందీగా నిర్వహించాలన్నారు

# రేషన్ కార్డులో పంపిణీకి సర్వం సిద్ధం చేసిన ప్రభుత్వం.

తిరుమలగిరి జూలై 13 ప్రభాతవార్త.

సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుండి చక్కని స్పందన చూసి, అదే క్రమంలో జూలై 14న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్స వానికి చర్యలు తీసుకున్నట్లు సివిల్ సప్లైస్ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తెలిపారు.ఆదివారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ ఈనెల 14న తుంగతుర్తి నియోజక వర్గంలోని తిరుమలగిరి లో నూతన రేషన్ కార్డులను ప్రారంభించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సివిల్ సప్లైస్ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రభుత్వము 5,61,343 కొత్త రేషన్ కార్డులకు 27, 83,346 మంది కొత్త సభ్యులను నమోదు చేయడం జరిగిందని, దీనికి గాను ప్రభుత్వానికి సంవత్సరం నకు1,151 కోట్లు అదనంగా ఖర్చు వస్తుందన్నారు.రేషన్ కార్డు రాలేదని ఎవ్వరూ ఆందోళన చెందనవసరం లేదన్నారు. రేషన్ కార్డుల ప్రక్రియ ఇది నిరంతరం ప్రక్రియని ఆయన తెలిపారు రేషన్ కార్డు రాలేదని ఎవరు ఆందోళన చందనవసరం లేదని ఆయన చెప్పారు.




# టిడిపి కమిటీల నియామకం జరగలేదు

హుజూర్ నగర్ టౌన్, ప్రభాత వార్త :

హుజూర్ నగర్ నియోజక వర్గంలో గతంలో ఉన్న టిడిపి మండల, గ్రామ కమిటీలన్నీ ఎప్పుడో రద్దు అయ్యాయ ని టిడిపి జిల్లా నాయకులు రావిరాల లింగయ్య, తమ్మిశెట్టి రాములు లు అన్నారు. ఆదివారం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నియో జక వర్గ కేంద్రంలో నిర్వహించి ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లా డుతూ కొత్త కమిటీల నియామకం జరగకుండానే కొంతమంది మేము పార్టీ ఇన్చార్జిలం, మండల, టౌన్ పార్టీల అధ్యక్షులుగా చెప్పుకొని తిరగడం సరై న విధానం కాదని అన్నారు. కొంత మంది చేస్తున్న గ్రూప్ రాజకీయాల వల్ల పార్టీ కోసం పని చేసే నిజమైన కార్యకర్తలు అయోమయానికి గురవు తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశా రు. తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇలాంటి విషయా లపై సమీక్ష చేసి గ్రూపు రాజకీ యాలు చేస్తున్న వారిపై చర్య తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం



లో టిడిపి ముఖ్య నాయకులు నేలపట్ల అంజయ్య గౌడ్, ఎలక వెంకటేశ్వర్లు గౌడ్, షేక్ అలీ, పాతకోటి లింగా రెడ్డి కొమర రాజు అంజి, తిరుమలగిరి గోవింద్, దొంతగాని సోములు గౌడ్, మర్రి రవీందర్ రెడ్డి, పశ్య సీతారాంరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు

# సమాజంలో ఉత్తమ సేవలు అందించడమే వాసవి క్లబ్ లక్ష్యం..

## గవర్నర్ విజయలక్ష్మి

నేరేడుచర్ల జూలై 13 ప్రభాతవార్త

సమాజంలో ఉత్తమ సేవలు అందించడమే వాసవి వనిత క్లబ్బుల లక్ష ్మణ్ వాసవి క్లబ్ గవర్నర్ విద్యాసంకలల్ప్ రాచకొండ విజయలక్షి ్మ అన్నారు, ఆమె ఆదివారం నేరేడుచర్ల వాసవి వనిత క్లబ్బులను సందర్శించిన సందర్భంగా స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ లో చేపట్టిన పలు సేవా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అట్టడుగు బలహీన వర్గాలు నిరుపేదలకు సేవలందించి తోడ్పడాలని పిలుపునిచ్చారు, వాసవి క్లబ్ ద్వారా చిరు వ్యాపారులకు. నిరుపేద విద్యార్థులకు. వీధి వ్యాపారులకు. చేతివృత్తుల వారికి మహిళల అభ్యున్నతికి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. అనంతరం నిరుపేద మహిళలకు





25 కేజీల బియ్యం నిత్యావసర సరుకుల కిట్టు , ఇరువురిమహిళలకు వృద్ధాప్య పెన్షన్లు విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేసి , ఇద్దరూ పేపర్ బాయ్స్ ను. ముగ్గురు మున్సి పల్ ఉద్యోగులను సన్మానించారు, వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టి గవర్నర్అధికారిక సందర్శనను నిర్వహించిన వనిత క్లబ్ అధ్యక్షురాలు గరుడ జ్యోతి. వాసవి క్లబ్ కార్యదర్శి గరిణె వాసులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు ఈ కార్యక్రమంలో వనితాకుల అధ్యక్షురాలు గరిణె జ్యోతి. వాసవి క్లబ్ కార్యదర్శి గరిణెవాసు, వనిత కోశాధికారిఊర్మిళ, డిస్ట్రిక్ట్ పి ఆర్ ఓ అరుణ కుమారి, రీజియన్ చైర్మన్ వెచ్చా సతీష్, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీ ్మనరసింహారావు, డిస్టిక్ ఇంచార్జ్ లు కందిబండ శ్రీను. రాచకొండ శ్రీనివాస్. కొత్త లక్ష ్మణ్, మాజీ అధ్యక్షులు వీరవెల్లి శ్రీలత, గోళ్ళ సుధాకర్ , మహేష్,

# మౌలిక సమస్యలను పరిష్కరించాలి

నేరేడుచర్లజూలై 13 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీలో అపరిష్కృతంగా ఉన్న మౌలిక సమస్యలను పరిష్కరించాలని బిజేపీ పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి అన్నారు. బిజేపీ పార్టీ పిలుపు మేరకు పార్టీ గవ్ .. ఛలో ఘర్... ఛలో కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని 11వ వార్డులో బిజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి శిశు మందిర్ సమీపంలోని చర్చి రోడ్డులో కనీసం డ్రైనేజీ లేకపోవడంతో గృహాలలోని వృధా నీరు మొత్తం ఖాళీ స్థలాల్లో నిల్వ ఉంటుందన్నారు. చాలా చోట్ల కనీసం డ్రైనేజీలు శుభ్రం చేయడం లేదని, రోడ్ల వెంట పిచ్చి మొక్కలను తొలగించడం లేదని, కొన్ని చోట్ల వీధి లైట్లు లేవన్నారు. ఎంతో మందికి ఉపయోగపడే గ్రంథాలయం శిథిలావస్థకు చేరిందన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న నిరుద్యోగులకు గ్రంథాలయంలో సరైన సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో బిజేపీ రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, ఉపాధ్యక్షులు జూలరి అశోక్, గంధం శావయ్య సోషల్ మీడియా ఇంచార్జి పుల్లెంల సైదులు తదితరులు పాల్గొన్నారు

# పోషణ్ ట్రాకర్ యాప్‌తో తిప్పలు

గరిడేపల్లి,జూలై 13 ప్రభాతవార్త :

పోషణ్ ట్రాకర్ యాప్ తో అంగన్వాడీ టీచర్లు ఇబ్బందులు పడుతున్నారని ఏఐటీయూసీ జిల్లా నాయకుడు పోకల వెంకటేశ్వర్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు యాప్ లను నిర్వహిస్తున్నాయన్నారు. వాటిలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్ హెచ్ టి ఎస్ యాప్, కేంద్ర ప్రభుత్వం ఫోషణ్ ట్రాకర్ యాప్ ఇచ్చాయరన్నారు. ఇందులో పోషన్ ట్రాకర్ యాప్ నిర్వహణ అంగన్వాడీలకు తలకు మించిన భారమైనదని ఆ యాప్ ఒకసారి ఓపెన్ అయితే మరోసారి ఓపెన్ కాదని, అది ఓపెన్ కావడానికి రోజుకు ఉదయం గంట సమయం కేటాయించాల్సి వస్తుందన్నారు. ఓపెన్ అయిన తర్వాత ఎంతసేపు ఉంటుందో తెలియని పరిస్థితి నెలకొంటుంది అన్నారు. దీంతో ఈ యాప్ నిర్వహణ భారంగా మారిందని, దీని నిర్వహణతో అంగన్వాడీ టీచర్లకు బీపీలు షుగర్లు వచ్చి అనారోగ్యాల పాలు అయ్యే ప్రమాదం ఉన్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ యాప్ ను రద్దు చేయాలని ఆయన కోరారు. ఒక యాప్ ఉంటే సరిపోతుందని అది కూడా ఎన్ హెచ్ టి ఎస్ యాప్ ను కొనసాగించి వారి ఇబ్బందులను తొలగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వారికి కనీస వేతనం కూడా అమలు చేయకుండా నెలకు 13 వేల రూపాయలు వేతనం ఇస్తూ 24 గంటలు పని చేయించడం అన్యాయమన్నారు. పోషన్ ట్రాకర్ యాప్ లో ఫేస్ క్యాప్చర్ అయితేనే, ఫుడ్ ఇవ్వాల్సి వస్తుందని, ఫేస్ క్యాప్చర్ కావాలంటే లబ్ధిదారులు కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఒక నెల అయితే మరొక నెల కావటం లేదని, ఏ డిపార్ట్మెంట్లో లేని విధంగా ఐ సి డి ఎస్ లో, ఫేస్ క్యాప్చర్ విధానాన్ని ప్రవేశపెట్టడం మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. నెలకు లక్షల రూపాయలు జీతం తీసుకుంటున్న వాళ్లు కూడా ఈ ఇబ్బందులు, ఈ టెన్షన్లు పడటం లేదని, వీరి పని భారాన్ని తగ్గించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని ఆయన అన్నారు. మహిళలని కూడా చూడకుండా వారిపై ఇంత పనిభారం పెంచడం న్యాయం కాదన్నారు.

## బాధితులకు మోతిలాల్ ఆర్థిక సహాయం

నేరేడుచర్ల జూలై 13 ప్రభాతవార్త

పాలకవీడు మండలం మహంకాళి గూడెం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు గురై గృహం దగ్ధమైన బాధిత కుటుంబానికి మాజీ జెడ్పిటిసి మాలోత్ బుజ్జి మోతిలాల్ చేయూతలిచ్చారు, ఆదివారం ఆ గృహాన్ని పరిశీలించి ప్రమాద కారణాల ను అడిగి బాధిత కుటుంబ సభ్యులు కమల దంపతుల కు మనోధర్యం కల్పించి తక్షణ సహాయం క్రింద రూ. 5 వేల ం ఆర్థిక సహాయం అందజేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ నుండి నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీడమర్తి ప్రేమ్ కుమార్, ఇంద్ర పెల్లి జార్జి, కూరపాటి మురళి, ఆనందరావు, పల్లయ్య, అశోక్ పాల్గొన్నారు

## బాలరాజు కుటుంబానికి బియ్యం ఆర్థిక సహాయం



హుజూర్‌నగర్‌టౌన్ జూలై 13 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని తిలక్‌నగర్‌కు చెందిన కొమ్ము బాలరాజు బ్యాండ్ కళాకారుడిగా పని చేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం అంబేద్కర్ కమిటి ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యాన్ని ఆయన కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోలపూడి దయాకర్, మామిడి ఇ మ్మానియేల్, కుడితొట్టి ఇర్మియ, ఏసురత్నం, కళ్యాణ్, దగ్గుపాటి బాబూరావు, మామిడి వసంత్‌కుమార్, బెంజిమన్, వెంకటేశ్వర్లు, కోలపూడి డేవిడ్, కమల తదిత రులు పాల్గొన్నారు.

## ఘనంగా సౌర హోమములు,





మేళ్లచెరువు జూలై 13 ప్రభాతవార్త

శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ ంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో ఆదివారం సౌర హోమములు, సుదర్శన హోమములు, పూర్ణాహుతి ఉత్సవం, సూర్య నమస్కారములు, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడి సేవలు, విశేషఅర్చనలు, పూజా కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్ర వర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచా ర్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వరి నేరుగా విత్తుకోవడం వల్ల అధిక లాభాలు

మేళ్లచెరువు జూలై 13 ప్రభాతవార్త

స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆదివారం జరిగిన రైతుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి జాకోత్ పద్మ మాట్లాడుతూ వరిసాగులో నేరుగా విత్తుకోవడం వల్ల రైతులు అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. వరి నేరుగా వెదజల్లే పద్ధతి వల్ల నార్లు పోసుకోవడం, నాటు పెట్టుకోవడం ఉండదని, దీనివల్ల ఆర్థిక భారం చాలా తగ్గుతుందన్నారు. నేరుగా విత్తడం, వెదజల్లడం, డ్రమ్ సీడర్ లాగటం లాంటి శాస్త్రీయ పద్ధతులను అవలంబించడంవల్ల నాటు పెట్టే కూలీల ఖర్చు చాలా తగ్గుతుందని, సుమారుగా ఎకరానికి రూ.8 వేల భారం తగ్గుతుందని, నాట్లు పెట్టే విధానం లేనందువలన 10 రోజులు ముందుగానే పంట వస్తుందని, వరిలో కలుపు మందులు డ్రోన్ ద్వారా పిచికారీ విధానం వల్ల ఖర్చు తగ్గుతుందని, రైతులందరు ఇలాంటి శాస్త్రీ య పద్ధతులను పాటించి అనేక ప్రయోజనాలు పొందాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పేదోళ్ల సొంత ఇంటి కల నెరవేర్చేందుకే ఇందిరమ్మ ఇల్లు

### మార్నింగ్ వాక్ లో పురోగతి పై ప్రభుత్వ విప్ అయిలయ్య సమీక్ష

*యాదగిరిగుట్ట జూలై 13 ప్రభాతవార్త*

పేదోళ్ల సొంత ఇంటి కల నెరవేర్చేందుకే ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం అందజేసిందని, విడతలవారీగా అర్హులందరికీ ఇళ్ల నిర్మాణాలు జరుగుతాయని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో మార్నింగ్ వాక్ లో భాగంగా ఆదివారం ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పర్యటించారు. యాదగిరిగుట్ట పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పురోగతిని, వార్డుల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా కాలనిలో క్షేత్ర స్థాయిలో





పర్యటించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ఇంతవరకు జరిగాయా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు, త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తే వెంటనే బిల్లులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కావలసిన ఇసుక పట్ల అధికారులు కొర్రీలు పెట్టకుండా అనుమతి ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వంలో ఎవరికి ఇల్లు రాలేదని ఈ ప్రభుత్వంలో ప్రతి అర్హునికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని మొదటి విడతగా ఆలేరు నియోజకవర్గంలో 3500 ఇల్లు ఇవ్వటం జరిగిందన్నారు. ప్రజాప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వటం జరిగిందన్నారు.

# అతి ముఖ్యమైన శాఖపై అలసత్వం

### రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడని, లక్ష్యాలు నెరవేర్చని వర్షపాతం నమోదు సెంటర్లు.....

*రాజాపేట, జూలై 13 ప్రభాతవార్త*

ముఖ్యంగా రైతులకు, అన్ని వర్గాల ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా అవసరమైన వర్షపాతం నమోదు నామమాత్రం కేంద్రాలు, సిబ్బంది ఖాళీల కారణంగా ప్రభుత్వ లక్ష్యాలు నెరవేర లేకపోతున్నాయి. ప్రధానంగా వర్షాలు పడిన సమయంలో వర్షాకాలంలో వర్షపాతం నమోదు వివరాలను తెలియజేయడంలో పట్టింపు లేని తనం ఉండడంతో రైతులు ప్రజలు తీసుకుంటున్న నిర్ణయాలతో నష్టాలు పడుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం ఆటోమేటిక్ ఎంట్రీ సెంటర్లు 28 ఉండగా, 17 వర్షపాతం నమోదు మాన్యువల్ కేంద్రాలు ఉన్నాయి. వీటిని నిర్వహించేందుకు ఆయా గ్రామాలలో ఎంపీ ఎస్వోలు ఉండగా యాదగిరిగుట్ట తుర్కపల్లి మండలాలలో ఖాళీగా ఉన్నాయి. ప్రతి మండలంలో వర్షపాతం నమోదు కోసం ఒక ఎంపీఎస్ అధికారి ఉండాలి జిల్లాలోని 17 మండలాల్లో 15 మంది ఉన్నారు ఆటోమేటిక్ వర్షపాతం నమోదు బాధ్యత అంతా సిపిఓ కార్యాలయ అధికారులదే కాగా ఒక టెక్నీషియన్ మరమ్మత్తుల నిర్వహణ ఇతర బాధ్యతలకు అప్పగించారు. కాదా సిబ్బంది కొరతతో వర్షపాతం నమోదులో కొంత జాప్యం సమస్యలు తలెత్తుతున్నాయి.. ప్రతిత సిల్దర్ కార్యాలయం వద్ద మాన్యువల్ నమోదు కేంద్రాలు ఉండగా, ఆటోమేటిక్ మాన్యువల్ కేంద్రాలు భద్రత





లేకుండా పోయాయి. కోతులు పశువుల బెడద లాంటి సమస్యలతో పలుచోట్ల అక్కడకు రాకుండా పోయినట్లు తెలుస్తోంది. 17 మండలాలకు ఒకరే ఆటోమేటిక్ వర్షపాతం నమోదు టెక్నీషియన్ పనిచేస్తున్నారు. ఆటోమేటిక్ మిషన్ వల్ల వాళ్ళు సమస్యలు తలెత్తుతున్నట్లు కనిపిస్తుండగా మరో టెక్నీషియన్ ఏర్పాటు అవసరముంది. అతి ముఖ్యమైన వర్షపాతం నమోదు కేంద్రాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# పాల చైర్మన్ పోసుకుండా మధుకు సన్మానం

*రాజపేట జూలై 13 ప్రభాతవా ర్త*

రాజాపేట మండలం రేణికుంట గ్రామస్తులు యాదగిరిగుట్ట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం బీర్ల ఐలయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలు నిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రేణికుంట పాల సంఘం చైర్మన్ పోసుగోండ మధు ని ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు, ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా రెండు చెక్ డ్యామ్ లను ఏర్పాటు చేయాలని, గ్రామంలో గల అర్హత కలిగిన లబ్ధిదారులకు మరొక 10 ఇందిరమ్మ మంజూరు చేయాలని కోరారు. గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం నేతన్నలు ఎమ్మెల్యే ని కలిసి జియో ట్యాగ్ సమస్య, కరెంటు సబ్సిడీ సమస్య, పద్మశాలి కులస్తులకు పెన్షన్ రుణమాఫీ సమస్యలు బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకు వచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలో జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి చొరవ చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, రేణుకుంట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్ కుమార్, కోరే వీరయ్య, రేణికుంట పాల సంఘం చైర్మన్ పోసుగోండ మధు, డైరెక్టర్లు బుడిగే శ్రీను, రామ్గళ్ళ బాలరాజు, కాంగ్రెస్ పార్టీ



నాయకులు నాగపురి భాస్కర్, బొద్దుల చిన్న బాల్ నర్సయ్య, రావుల హరిబాబు, గొర్రె మల్లయ్య, నక్క మల్లయ్య, మొగులయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షులు బొద్దుల బిక్షపతి, ఉపాధ్యక్షులు కొండ మనోహర్, ప్రధాన కార్యదర్శి బొద్దుల స్వామి, కోశాధికారి కొండ అశోక్, ఆడెపు వెంకటేశం ,బొమ్మ జనార్ధన్, బొద్దుల ఆదినారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరు చేయాలని వినతి.

*ఆలేరు జులై 13 ప్రభాతవార్త*



ఆలేరు మున్సిపల్ 6 వ వార్డు బహదూర్ పేట నుండి చిన్న కందుకూర్ కు వెళ్లే బీటీ రోడ్డు కు సీసీ రోడ్డు నిధులు మంజూరు చేయాలని బహదూర్ పేట అఖిలపక్షం నాయకులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ పది రోజులలో నిధులు కేటాయించి సిసి రోడ్ నిర్మాణం పనులు చేయిస్తానని, కృష్ణారెడ్డి నగర్ లో బతుకమ్మ ఘాట్ నిర్మాణం కు త్వరలోనే శంకుస్థాపన చేయిస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మాజి సర్పంచ్ కుళ్ళ నర్సింహులు, సిద్దిమల్లయ్య, కుళ్ళ సిద్దులు, సత్తయ్య,వట్టిపల్లి లక్ష్మణ్, వస్పరి స్వామి, పర్శి నరేష్, శివ కుమార్,సత్తయ్య, సంగి రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

*ఆలేరు జులై 13 ప్రభాతవార్త*



ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డుకు చెందిన కొరుటూరు నరసమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆమె కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య సహకారం తో అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలేటి బాలకిషన్,, గొర్రె కాపరుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు.జల్లి నరసింహులు , యూత్ నాయకులు జింకల భరత్ , వార్డు. జనరల్ సెక్రటరీ బింగి సత్యనారాయణ , చిమ్మి శివమల్లు, కొర్టూరి ఇస్తారి, కోరుటూరు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట వార్త



### లష్కర్ బోనాల ఎఫెక్ట్. యాదగిరిగుట్ట పై మామూలుగా భక్త జనం



*....యాదగిరిగుట్ట, జులై 13 ప్రభాత వార్త*

పంచనారసింహులు కొలువై ఉన్న యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో ఆదివారం భక్తజనుల ఆరాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి ఆదివారం సెలవుదినం కావడంతో శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దర్శనార్థం పెరగాల్సిన భక్తుల రద్దీ సికింద్రాబాద్ లో బోనాల కారణంగా భక్తులు తగ్గుముఖం పట్టారు. ధర్మ దర్శనం గంటన్నర సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనం గంట సమయం పట్టింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరి, హరులను దర్శించుకున్నారు. భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంకల్పం చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించారు. శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ఈఓ వెంకట్రావ్, ఇతర అధికారులు భక్తులకు ఇబ్బందులు కలుగ కుండా చర్యలు చేపట్టారు.



### శ్రీ స్వామి వారి సేవలో ఏ. పి. మంత్రి పార్థ సారధి

*యాదగిరిగుట్ట, జులై 13 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్, ఐ అండ్ పి ఆర్ మంత్రి పార్థ సారధి కుటుంబ సమేతముగా దర్శించుకున్నారు. ఐఏఎస్ అధికారి, కార్యనిర్వహణాధికారి వెంకట్రావు ఆధ్వర్యములో దర్శన, ఆశీర్వచన ఏర్పాట్లు జరిగాయి. ఆలయంలో శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం సందర్భంగా స్వాగతం పలికిన ఆలయ అర్చకులు వేద ఆశీర్వచన మంటపంలో వేదాశీర్వచనం చేసిన వేద పండితులు తీర్థ ప్రసాదం అందజేశారు. స్వామి వారి చిత్రపటం, లడ్డు ప్రసాదం లను డి ఈ ఓ దోర్బల భాస్కర శర్మ అందించారు.



### నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ

*యాదగిరిగుట్ట జూలై 13 ప్రభాతవార్త*

లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం ఆధీనంలోని సంస్కృత విద్యాపీఠం లో విద్యను అభ్యసించే వారికి ఆదివారం నోటు పుస్తకాలు పెన్నులు ఇతర మెటీరియల్ ను అందజేశారు. ముదుంబై జానకిదేవి కుమారుడు వినయ్ కుమారచార్యులు, కుమార్తె కారంచేడు సుమన శ్రీహరి కుటుంబ సభ్యులు ఉప ప్రధానార్చకులు కొడకండ్ల మాధవాచార్యుల చేత గత సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా పాఠశాల యందు

# మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

తిరుమలగిరి జూలై 13 ప్రభాతవార్త.

మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తిరుమలగిరి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మేమే చేసినం అని గొప్పలు చెప్పుకుంటున్నారు తస్మాత్ జాగ్రత్త మీరు చేసిన అక్రమాలు తుంగతుర్తి ప్రజలకు తెలుసు . పెండింగ్ లో ఉన్న సర్పంచ్ ల బిల్లు లను వెంటనే విడుదల చేయాలని కాళేశ్వరం ప్రాజెక్టు నుండి గోదావరి జలాలను తక్షణమే వానాకాలం పంటకు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మీరు ఇచ్చిన 420 హామీలను అమలు చేసి తుంగతుర్తి లో అడుగుపెట్టాలని డిమాండ్



చేస్తున్నాం ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు ధూపాటి రవి బిఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు మోడపు సురేందర్ మాజీ సర్పంచ్ లు ఆకుల వీరయ్య ,దేవా, రవి నాయకులు మూల వెంకటరెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు కందుకూరి బాబు మైనార్టీ అధ్యక్షులు షకీల్ యూత్ అధ్యక్షులు నాని శ్రీనివాస్ తదితరులు శ పాల్గొన్నారు

# పార్టీలకు అతీతంగా సీఎం సభకు రావాలి

తిరుమలగిరి జూలై 13 ప్రభాతవార్త



నేడు జరిగే సీఎం రేషన్ కార్డుల పంపిణీ బహిరంగ సభను భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, సీఎం సభతో తుంగతుర్తి నియోజకవర్గం దశ మారబోతుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. నేడు జరిగే తుంగతుర్తి సీఎం రేవంత్ రెడ్డి సభకు నియోజకవర్గం ప్రజలు పార్టీ లకు అతీతంగా తరలిరావాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ మాదిరిగా మాటలకే పరిమితం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని అన్నారు. రేషన్ కార్డుల పంపిణీ చరిత్ర అని కొనియాడారు. నేడు జరిగే సభలో తుంగతుర్తి నియోజకవర్గానికి సీఎం వరాలజల్లు కురిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ కనివిని ఎరుగని వీధిలో సీఎం సభ జరుగుతుందని కాంగ్రెస్ కార్యకర్తలు క్రమశిక్షణతో సభను విజయవంతం చేసుకోవాలని సూచించారు. దళిత నియోజకవర్గం లో రేషన్ కార్డుల పంపిణీ చారిత్రాత్మకంగా నిదుస్తుందని అన్నారు. సభకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్లు ప్రభుత్వం తక్షణమే పెంచాలి

తుంగతుర్తి . జూలై 13. ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆసరా పింఛన్లు తక్షణమే పెంచాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంఛార్జ్ గద్దం కాశీం, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వీహెచ్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ రూ.4016 నుండి రూ.6016 పెంచాలని, అదేవిధంగా ఆసరా పెన్షన్ దారులైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులకు రూ.2016 నుండి రూ.4016లకు పెంచాలని, తీవ్ర అంగవైకల్యం కలిగిన వికలాంగులకు రూ.15వేల పెన్షన్ పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జీవీవీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే చేయూత



పెన్షన్ దారుల జిల్లా సదస్సుకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరవుతారని, మండలంలోని చేయూత పింఛన్ దారులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చింత సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు జలగం శ్రీరాములు, మండల వీహెచ్పిఎస్ ఇంఛార్జ్ చెడుపాక బోసు, గుండాల కొమరయ్య,పోలేపాక మధు, బొంకూరి వెంకన్న, తడకమళ్ల సైదులు, జలగం సైదులు, కొండగడుపుల రేణుక, బోయిన లింగయ్య, రేణికుంట్ల ఉమా, తోట వెంకట రాములు, కడారి యాదగిరి, లక్ష్మి నర్సయ్య, ఎల్లమ్మ, రంగమ్మ మైసమ్మ, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బెదిరింపులకు భయపడేది లేదు

నూతనకల్... జూలై 13 ప్రభాతవార్త..

.. అభివృద్ధి గురించి అడిగితే అధికార పార్టీ నాయకులు బెదిరింపులకు గురి చేస్తున్నారని అలాంటి బెదిరింపులకు భయపడేది లేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గత పది సంవత్సరాలు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నడిపించారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలైనా ప్రభుత్వం ఇచ్చిన ఆర్గారంటీలు 420 హామీలను అమలు చేయలేదని అన్నారు నియోజకవర్గంలో అభివృద్ధి గురించి అడిగితే బిఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారని ఇది తుంగతుర్తి



నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో వారికి తగిన ప్రజలు తగిన గుణపాఠం తప్పదని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ సీనియర్ నాయకులు గార్డుల లింగరాజు రేస్ వెంకటేశ్వర్లు మొగుళ్ల వెంకన్న కనకటి మహేష్ బత్తుల విజయ్ ఉప్పుల వీర్ యాదవ్ శ్రీశైలం రవీందర్ రెడ్డి యాదయ్య వెంకన్న పాల్గొన్నారు

## సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి

నూతనకల్.జూలై 13 ప్రభాత వార్త..

. నేడు తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమల వుతున్నాయని ప్రతి కార్యకర్త ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. సీఎం బహిరంగ సభకు మండలం నుండి ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు..



# సూర్యాపేట



## రెండవ దశ కాలువకు భీమిరెడ్డి నరసింహారెడ్డిపేరు పెట్టాలి

తుంగతుర్తి . జూలై 13. ప్రభాతవార్త.

పోరాట యోధుడు మాజీ పార్లమెంటు సభ్యులు అమరజీవి, ప్రజా నాయకులు కా భీమిరెడ్డి నర్సింహా రెడ్డి పేరును ఎస్సారెస్పీ రెండవ దశ కాలువకు పేరు పెట్టాలని బి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు ఆదివారం మండల కేంద్రంలో ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సమైఖ్య రాష్ట్రం లో ఇచ్చిన హామీని అమలు చేయాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. నిరంతరం చట్ట సభలల్లో పార్లమెంట్. అసెంబ్లీ లో తన జీవితకాలంశ్రీ రాంసాగర్ రెండవ దశ సాధన కోసం పరితపించారని అన్నారు. కాలువ సాధన కోసం ఈ ప్రాంతం లో ఎన్నో ఏండ్లు పోరాటాలు నిర్వహించిన పోరాట వీరుడు కామ్రేడ్ భీమిరెడ్డి నర్సింహా రెడ్డి అని అన్నారు. ముఖ్యమంత్రి తమ సభా వేదిక నుండి ప్రకటించాలని కోరారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తుంగతుర్తి. జూలై 13. ప్రభాతవార్త.



25 సంవత్సరాల అనంతరం కలుసుకున్నారు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటారుతీపి గుర్తులు.. మధుర జ్ఞాపకాలు... తమ చిన్ననాటి స్మృతులను తలుచుకుంటూ ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలో.ఆదివారం ధనలక్ష్మి మ ఫంక్షన్ హాల్ లోశ్రీ విద్యా భారతి ఉన్నత పాఠశాలలో చదివిన 2000!!2001 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఒక్కసారిగా స్నేహితులు కలుసుకోవడంతో కరచాలనంతో ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎండి నసీరుద్దీన్ ,తాళ్ల పెల్లి సోమన్న ,మందిరి మల్లయ్య, కోట వెంకట గోపాల్ ,గుండగాని రాములు గౌడ్, గుడిపాటి సైదులు,సుదగాని మల్లేష్, బుర్ర శ్రీనివాస్, గునుగంటి శ్రీనివాస్, వీర బ్రహ్మచారి,తుమ్మ బాబు, కోదాటి సత్యవతి, కత్తు రోజు నాగమణి ,పూర్వ విద్యార్థులు గాజుల రాజు, పూల్ సింగ్,గుండగాని సుధాకర్, వగల గాని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు

తిరుమలగిరి జూలై 13 ప్రభాతవార్త.

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం రోజు జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన, బహిరంగ సభకు సంబంధించి అన్ని భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ అన్నారు. ఇతర శాఖల సిబ్బందితో సమన్వయంగా పని చేస్తున్నాము, 1200 మంది పోలీసు సిబ్బంది బందోబస్తు విధులు నిర్వర్తిస్తారు అన్నారు. సూర్యాపేట జిల్లా పోలీస్ సిబ్బంది, నల్గొండ, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు స్థానిక ఆర్కేఎస్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన పోలీసు సిబ్బంది విధులు బ్రీఫింగ్ కార్యక్రమం కు ఎస్పీ నరసింహ ఐపిఎస్ హాజరై విధుల నిర్వహణ గురించి సలహాలు సూచనలు అందించారు. సామాన్యులకు, బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వర్తించాలని, పార్కింగ్ ప్రదేశాలను వాహనదారులకు చూపిస్తూ ట్రాఫిక్ పునరుద్ధరించాలని ఆదేశించారు. వాహనదారులు వారు వచ్చే మార్గంలో కేటాయించబడిన పార్కింగ్ ప్రదేశాలలోనే వాహనాలు నిలుపుకోవాలని పోలీసు వారి సూచనలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు. అనంతరం పోలీసు బందోబస్తు ఏర్పాట్లు, సెక్యూరిటీ మేనేజ్మెంట్, బహిరంగ సభ ప్రాంగణంలో సెక్యూరిటీ, హెలిప్యాడ్ వద్ద పరిశీలించారు

# కాలుష్యాన్ని నియంత్రించకుంటే పరిశ్రమలను ముట్టడిస్తాం

## సిపిఐ ఎమ్మెల్సీ నెల్లకంటి సత్యం

చౌటుప్పల్, జూలై 13 ప్రభాతవార్త



చౌటుప్పల్ ప్రాంతంలోని పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యాన్ని నియంత్రించాలని, లేని పక్షంలో పరిశ్రమలను ముట్టడిస్తామని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హెచ్చరించారు. చౌటుప్పల్ సిపిఐ మండల 7వ మహాసభ పిల్లి శంకర్, కడవేరు కౌసల్యల అధ్యక్షతన ఆదివారం చౌటుప్పల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని యాదాద్రి జిల్లా సిపిఐ కార్యదర్శి గోద శ్రీరాములు ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఉజ్జిని నారాయణరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ మార్క్సిజం, లెనినిజం సిద్ధాంతం పునాధులపై దోపిడి వ్యవస్థను కూలదోసే చైతన్యవంతమైన కార్మిక కర్షక ప్రజా పోరాటాలతోనే శ్రామిక రాజ్యం స్థాపన నిర్మిస్తామని, అప్పుడే అసమానతలు లేని కొత్త సమాజంలో పేదల బతుకులు మారుతాయన్నారు. కుల, మత, ధన ప్రాంత ప్రాతిపధికన ప్రజల మధ్య వైరుధ్యాల సృష్టిస్తూ అడ్డదారుల్లో వక్ర పద్దతుల్లో నేటి రాజకీయ వ్యవస్థ కొనసాగుతుందన్నారు. నీచ రాజకీయాల దేశానికి ప్రజా స్వామ్యానికి పెను ప్రమాదకరమన్నారు. రాజకీయాల్లోకి యువత, విద్యార్థులు నిస్వార్థంగా సేవలందించేందుకు ముందుకు రావాలన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం అమీత్‌షా కమ్యూనిజాన్ని అంతు చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారని, కమ్యూనిజానికి అంతం లేదన్నారు. దోపిడి ఉన్న ప్రాంతాల్లో కమ్యూనిజం పుట్టుకొస్తుందన్నారు. ఆపరేషన్ కగారు పేరుతో మావోయిస్టులను అంతం చేయడం సబబు కాదని, బూటకపు ఎన్‌కౌంటర్లను వెంటనే ఆపాలన్నారు. సిపిఐ శ్రేణులు నిత్యం ప్రజల సమస్యలను తెలుసుకుని వారితో మమేకమై ఉద్యమాలను నిర్వహించాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను వెంటనే అమలు చేయాలన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. స్థానికంగా ఉన్న పరిశ్రమల్లో స్థానిక యువతకు 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. మల్కాపురం, ఖైతాపురం, డి.నాగారం, పీపల్‌పహాడ్, తంగడపల్లి, లక్కారం, చౌటుప్పల్ చెరువులను కృష్ణా జలాలతో నింపాలని, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో సర్వీసు రోడ్డును వెంటనే పూర్తి చేయాలన్నారు. చౌటుప్పల్‌లోని ఆర్టీసి స్థలంలో డిపోను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ మహాసభల్లో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, బచ్చనగోని గాలయ్య, పిఎన్ఎం రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్దె శ్రీనివాస్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇమ్రాన్, సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జక్క దయాకర్‌రెడ్డి, కలకొండ సంజీవ, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్ యాదవ్, కొందూరు వెంకటేశం, ఉడత రామలింగం, దాసరి అంజయ్య, ఎస్.ఎ.రెహ్మాన్, దాసరి యాదయ్య, కుంటి పాపయ్య, సింగపంగ బుచ్చయ్య, బోయిని యాదయ్య, రొండి నర్సింహా, గడ్డం యాదయ్య, దాసరి కృష్ణ, గుండెబోయిన భాస్కర్, దాసరి మనోహర్, బద్దుల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి హేయమైనది

### మునుకుంట్ల నర్సింహాగౌడ్

చౌటుప్పల్, జూలై 13 ప్రభాతవార్త



బిసి నినాదంతో బీసీలను సంఘటితం చేస్తూ ప్రజా ఆదరణ పొందుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై ఎమ్మెల్సీ కవిత దాడి చేయించడం హేయమైన చర్య అని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలని టిడిపి రాష్ట్ర నాయకులు మునుకుంట్ల నర్సింహగౌడ్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పదేళ్ల పాటు అధికారంలో ఉన్న సమయంలో బిసిల అభివృద్ధి, సంక్షేమం, రిజర్వేషన్లను పట్టించుకోని కల్వకుంట్ల కుటుంబం నేడు అధికారం చేజారగానే బడుగు, బలహీన వర్గాలకు చెందిన నాయకులు, ప్రజలపై భౌతిక దాడులకు ఆప్పడటం సరికాదన్నారు. రాజకీయంగా తీన్మార్ మల్లన్నను ఎదుర్కొలేక, బిసిలను సంఘటితం చేయడాన్ని జీర్ణించుకోలేక అనుచరులతో కవిత భౌతిక దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యంలో సరికాదన్నారు. భే షరతుగా బిసిలకు, తీన్మార్ మల్లన్నకు క్షమాపణలు చెప్పాలన్నారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో బిసిలు సంఘటితమై ప్రజాస్వామ్య పద్దతిలో తగిన బుద్ధి చెప్పడం జరుగుతుందన్నారు.

## సిసి రోడ్డు పనుల పరిశీలన

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూలై 13



స్థానిక శాసన సభ్యులు ఎమ్మెల్యే వేముల వీరేశం నిధులతో నార్కట్‌పల్లి పట్టణంలోని 10 వార్డు ఎస్సీ కాలనీ లో వేస్తున్న సీసీ రోడ్డు పనులను చిట్యాల వ్యవసాయ కమిటీ మార్కెట్ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన వెంట మాజీ పట్టణ అధ్యక్షులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, మాజీ వార్డు సభ్యులు మట్టిపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ శంకర్, ఎట్టబోయిన మహేష్, కమ్యూనిస్ట్ సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు మంద మారయ్య, బోడ ధోనీ, గోపాల్, బోడ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో అనుమానిత వ్యక్తుల నుంచి గంజాయి చాక్లెట్ల పట్టివేత

చౌటుప్పల్, జూలై 13 ప్రభాతవార్త



చౌటుప్పల్ పట్టణంలో ఆదివారం సాయంత్రం విజిబుల్ పోసింగ్, వాహనాలను తనిఖీల్లో భాగంగా ఆర్టీసి బస్టాండ్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు అనుమానితంగా సంచరించడాన్ని గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని వారి వెంట ఉన్న బ్యాగులను తనిఖీ చేశారు. వారి వివరాలను సేకరించగా బిహార్‌కు రాష్ట్రం చాప్రా జిల్లా బనియాపూర్ మండలం హర్‌పూర్ కారా గ్రామానికి చెందిన సునిల్ రాయ్(21), అదే గ్రామానికి చెందిన బిట్టు యుమార్(20) లకు చెందిన బ్యాగుల్లో బట్టల మధ్యన 8 చాక్లెట్ ప్యాకెట్లను గుర్తించారు. ఇవేమిటని ప్రశ్నించగా పోలీసులకు పొంతన లేని సమాదానాలు చెప్పసాగారు. అనుమానం వచ్చి తిరిగి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టగా గంజాయి చాక్లెట్లు అని చెప్పారని, బీహార్ నుంచి తీసుకువచ్చి విక్రయిస్తున్నారని తెలిపారు. వారిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారి వద్ద నుంచి చాక్లెట్ల ప్యాకెట్లు, ఒక కీ ప్యాడ్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుని కేసు ధర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

## అనంత స్వర్ణగిరి రామాలయంలో ఘనంగా గురుపూజోత్సవాలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూలై 13

మండలంలోని మాండ్ర కక్కిరేణి శివారులో గల అనంత స్వర్ణగిరి శ్రీశ్రీ పట్టాభి రామాలయంలో ఈ నెల 10 నుండి 13 ఆదివారం వరకు గురుపూజోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనేక బిరుదులు పొందిన పురోహితులు ఉత్తరపల్లి నరసింహాచార్యులకు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మ దంపతులు, ఆలయ ప్రధాన అర్చకులు ఉత్తరపల్లి మణికంఠ చార్యుల ఆధ్వర్యంలో ఆయన శిష్యులు గట్టోజు విక్రమాదిత్య, చొల్లేటి పవన్ కుమార్ శర్మ, నాగార్జున, నవీన్ శర్మ, మునోజు నవీన్ చార్యులు, కొత్తపేట నరసింహాచార్యులు, యాట వెంకన్న, దొండ భిక్షం, మహేష్ తదితరులు గురువందనం చేసి సత్కరించారు.




## అక్రమంగా తరలిస్తున్న పశువుల వాహనం పట్టివేత

చౌటుప్పల్, జూలై 13 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం తంగడపల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీల్లో భాగంగా ఐచర్ వాహనంలో గోవులను అక్రమంగా తరలిస్తుండటంతో వాహనాన్ని ఆదివారం తెల్లవారు జామున పట్టుకున్నారు. కోదాడ సంత నుంచి కొనుగోలు చేసిన 14 పశువుల్లో 12 ఆవులు, 2 ఎద్దులు ఉన్నాయని, వాటిని అక్రంగా ఒకదానిపై ఒక్కటి కట్టేసి హైద్రాబాద్‌లోని బహదూర్‌పూరకు తరలిస్తున్నట్లు వాహన డ్రైవర్ ఎండి.అంజద్, ఎండి.పాషాలు తెలిపారు. వాహనాన్ని సీజ్ చేసి పట్టుబడిన పశువులను రాజాపేట గోశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు

## నర్కెట్పల్లి మండలం చౌడంపల్లి గ్రామ వాసి సైంటిస్టుకు డాక్టరేట్. .

నార్కట్‌పలిల ప్రభాతవార్త జూలై 13



సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డులో శాస్త్రవేత్తగా పని చేస్తున్న, నార్కెట్పల్లి మండలం చౌడంపల్లి వాసి దామెర ఆంజనేయులు ఉస్మానియా యూనివర్సిటీ, జియాలజీ విభాగం నుంచి డాక్టరేట్ పొందారు. "యు-పబ్ జిర్కాన్ జియోక్రోనాలజి, జియోకెమిస్ట్రీ ఆండ్ జెనెసిస్ ఆఫ్ పాలియో టు మెసోప్రొటెరోజోయిక్ గ్రానిటోడ్స్ అండ్ థైర్ జియాడైనమిక్ సిగ్నిఫికెన్సు " (శిలల వయస్సు, కంపోజిషన్ వాటి ప్రముఖ్యత) అనే అంశముపై, సి.ఎస్.ఐ.ఆర్ఎన్.జి.ఆర్.ఐ ప్రధాన శాస్త్రవేత్త డా. ఈవీఎస్ఎస్కె బాబు మరియు అసోసియేట్ ప్రొఫెసర్ డా. కె. శ్రీనుల అధ్వర్యంలో పరిశోధన చేసి, పలు ఆర్టికల్స్ రాసి , పరిశోధన గ్రంథం సమర్పించినందుకు డాక్టరేట్ ప్రదానం చేయడం జరిగింది. పెదకుటుంబంలో పుట్టి పెరిగిన ఆంజనేయులు విద్యాభ్యాసం ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు అంత ప్రభుత్వ పాఠశాల, కళాశాలలోనే స్కాలర్షిప్ మరియు మెరిట్ ఫెలోషిప్లతోనే జరిగింది. చిన్నప్పటి నుంచీ కష్టపడి, పట్టుదలతో చదివి, ఉపాధ్యాయులు మరియు ప్రొఫెసర్ల సలహాలు, సూచనలతో యుపిఎస్సి పరీక్షలు క్లియర్ చేసి 2021 లో హైడ్రోజియాలజిస్ట్ (క్లాస్ 1 గెజిటెడ్ ఆఫీసర్ గా) కర్నాటక ప్రాంతంలో పోస్టింగ్ పొందారు. అతను సెలవుపై ఇంటికి వచ్చినప్పుడు, విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తు, సలహాలు మరియు సూచనలు చెప్తారు. భూగర్భ జలాలపై రైతులకు అవగాహన కలిపిస్తున్నారు. ఇటీవల బ్రాహ్మణ వెల్లెంల ఉదయసముద్రం జలాలు చౌడంపల్లి వైపు రీఛార్జ్ కాకపోవడానికి కారణాన్ని వెలుగులోకి తెచ్చి, సమస్యకు పరిష్కారం గుర్తించారు. ఆంజనేయులు డాక్టరేట్ పొందినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తముచేస్తు, అభినందించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

*నల్లబెల్లి, జులై 13, ప్రభాతవార్త*

ఎన్నికల హామీల్లో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యా, ఉద్యోగ అవకాశాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. ఆదివారం నల్లబెల్లి మండల కేంద్రంలో సామల దేవేంద్ర అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ హామి ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని కేంద్ర ప్రభుత్వంలో ఆమోదింప చేసుకునే విధంగా బాధ్యత వహించి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. అసెంబ్లీలో చట్టం చేయగానే ఈ చట్టాన్ని వెంటనే గవర్నర్‌కి పంపించి తక్షణమే ప్రధానమంత్రి అపాయింట్మెంట్ తీసుకొని రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలకు అఖిలపక్ష పార్టీలను తీసుకొని ఢిల్లీకి వెళ్లి ఈ బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదింప చేయించుకొనే బాధ్యత తీసుకుంటానని




ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించాడన్నారు. అసెంబ్లీ సాక్షిగా చేసిన ఈ ప్రకటనలను పక్కనపెట్టి తెల్లవారే ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించి చేతులు దుపుకొని ఎన్ని నెలలు కావస్తున్న బీసీ రిజర్వేషన్ల సాధన కోసం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సీరియస్‌గా ప్రయ్నతం చేయలేదన్నారు. తీరా ఇప్పుడు క్యాబెనెట్ సమావేశంలో ఎకగ్రీవంగా తీర్మానించిందని ఈ తీర్మానం ప్రకారం గవర్నర్‌చే ఆర్డినెన్సులు ఇస్తామని చెప్పుతూనే మళ్లీ ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి మోడీకి విన్నవిస్తానని చెబుతున్నాడని, చట్టం చేసిన వెంటనే ప్రధానమంత్రి మోడి అపాయింట్మెంట్ తీసుకోకపోవడంలో మోడి ప్రభుత్వం మీదా ఒత్తిడి పెంచక పోవడానికి కారణం ఏమిటని రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామిని వెంటనే అమలు పరుచాలని వారు డిమాండ్ చేశారు. కొనకటి వీరమల్లు, నాగెల్లి శ్రీనివాస్, జక్కుల రవి, నరసింహస్వామి, బండి సదయ్య, పిట్టల రంజిత్, క్యాతం మొగిళి, ఉడుత ప్రభాకర్, క్యాతం శ్రీనివాస్, సద్దాం హుస్సేన్, నన్నె సాహెబ్, భూస కుమారస్వామి, భూస సదయ్య, గాజు, బిక్షపతి, కోల లింగయ్య మాటూరి హరీష్, సామల లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అమరుల స్మారక స్థూపాల ఆవిష్కరణ సభను జయప్రదం చేయాలి

*నర్సంపేట, జులై 13, ప్రభాతవార్త*



జులై 16న అమరుల స్మారక స్థూపాల ఆవిష్కరణ సభను జయప్రదం చేయాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు పోస్టర్ ఆవిష్కరించారు. విప్లవోద్యమంలో నిస్వార్థంగా ప్రజల కోసం ప్రాణాలర్పించిన ఎల్లన్న, రాయల చంద్రశేఖర్, గండి యాన్నల విప్లవ పోరాటాల స్ఫూర్తిని ఇల్లందు ప్రాంత ప్రజలు సింగరేణి మండలంలో ప్రజలు అండగా నిలిచి అన్న ఆశయాలను కొనసాగిస్తామని ఆయన అన్నారు. జులై 16న రాయల చంద్రశేఖర్ మొదటి వర్ధంతి సందర్భంగా ఇల్లందు పట్టణంలో స్మారక స్థూపాల ఆవిష్కరణ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు సింగరబోయిన కట్టన్న, టియూసిఐ జిల్లా నాయకులు బానోతు జవహర్‌లాల్, పివైఎల్ డివిజన్ నాయకులు మనోహరచారి, శేఖర్, రాజేందర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ స్టేడియంలో ఫ్రెండ్లీ కబడ్డీ మ్యాచ్

*నర్సంపేట, జులై 13, ప్రభాతవార్త*



జిల్లా యువజన క్రీడలను పట్టణంలోని మినీ స్టేడియంలో కోచ్ యాట రవికుమార్ ఆధ్వర్యంలో శివానీ పబ్లిక్ స్కూల్ మహేశ్వరం క్రీడాకారుల మధ్య ఫ్రెండ్లీ కబడ్డీ మ్యాచ్ ఆదివారం నిర్వహంచారు. ఈ కబడ్డీ మ్యాచ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ప్రొఫేసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యూకేషన్, ఎస్ఆర్ యూనివర్సిటీ డా.పుల్లూరిశ్రీనివాస్‌గౌడ్ పాల్గొని వారి చేతుల మీదుగా మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా యువజన, క్రీడల అధికారిని సత్యవాణి ఆధ్వర్యంలో మిని స్టేడియంలో నర్సంపేటలో ప్రతి రోజు ఉదయం, సాయంత్రం కబడ్డీ రెజ్లింగ్ క్రీడా శిక్షణ కొనసాగుతున్నాయని దానిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, నర్సంపేట సిటిజన్ క్లబ్ మెంబర్ కృష్ణమూర్తి, ఆడిటర్ దొడ్డ రమేష్, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆడెపు సదానందం, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ కోశాధికారి సంకినేని కృష్ణ, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు గటిక రవి, రాపాక చంద్రమౌళి, వ్యాయామ విద్య, ఉపాధ్యాయులు ఉరుసుల శేఖర్‌యాదవ్, మురళి, స్టేడియం నర్సంపేట ఇంచార్జి రెజ్లింగ్ కోచ్ సిరిపురపు మహేష్, కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

## బాలిక కుటుంబానికి పరామర్శ

*దుగ్గొండి, జులై 13, ప్రభాతవార్త*

మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన గోరంటల రమేష్ శ్రీలత దంపతుల కుమార్తె ప్లహరి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం బాలిక కుటుంబానికి సాహితి హైస్కూల్ 1998-99 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విదాయర్థులు స్నేహితురాలు కుటుంబాన్ని పరామర్శించి బాలిక కుటుంబానికి రూ.15వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకొని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి మోహన్‌రావు, ఎండి.జమాల్, నల్ల మధూకర్, సుమన్, రాజు, సతీష్, రవి, దామోదర్, చందు తదితరులు పాల్గొన్నారు.



## మొద్దు సదానందం మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

*నర్సంపేట, జులై 13, ప్రభాతవార్త*



ఎంసిపిఐ(యు) సీనియర్ నాయకుడు మొద్దు సదానందం మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఆదివారం ఆయన ప్రార్థీవ దేహాన్ని సందర్శించి ఎర్రటి వస్త్రాని ఆయన మృతదేహంపై కప్పి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదానందం సుదీర్ఘ కాలం ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారని పేద ప్రజలను సమీకరించి భూ పోరాటాలు నడపడంలో కీలక పాత్ర పోషించారని తన వ్యక్తిగత జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా ప్రజల కోసం పరితపించాడన్నారు. ఓంకార్ నాయకత్వంలో నర్సంపేట ప్రాంతంలో ఉవ్వేత్తున లేచిన ప్రజా ఉద్యమాల్లో కామ్రెడ్ సదానందం చురుగ్గా పాల్గొన్నాడన్నారు. ఆయన ఆశయ సాధన కోసం తుదిశ్వాస వరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు నాగెల్లి కొమురయ్య, కన్నం వెంకన్న, వంగాళా రాగసుధ, కొత్తకొండ రాజమౌళి, ఎండి మాషుక్, కర్నె, సాంబయ్య, ఎడ్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కోట శ్రీనివాసరావు మృతిపట్ల సంతాపం

*చెన్నారావుపేట, జులై 13, ప్రభాతవార్త*

విలక్షన నటుడు కోట శ్రీనివాసరావు మృతిపట్ల మండలంలోని లింగాపురం గ్రామంలో విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన అభిమానులు, గ్రామస్తులు కోట శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆయన సినీరంగంలో చేసిన అమోగమైన నటనతో పాటు సేవా కార్యక్రమాలు చేశాడని ఆయన కొనియాడారు. ఆయన మృతి చిత్రసీమకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చిక కుమారస్వామి, తాళ్లపెల్లి రఘు, ముదిగొండ కర్ణాకర్, నమిండ్ల అగ్ని, ఓరుగంటి రమేష్, మూగల రాజ్‌కుమార్, ఎలుగోయ రవీందర్, రాయగిరి యాకయ్య, పసునూటి పరుషురాములు, చల్లబోయిన రాజు, ఇందూరి శంకర్, నిమ్మనబోయిన రాజు, కుమార్, సారంగం, నగేష్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.




## హైడ్రాను మరిన్ని జిల్లాలకు విస్తరింప చేయాలి

*నర్సంపేట, జులై 13, ప్రభాతవార్త*

హైడ్రాను తెలంగాణ ప్రజలకు మరిన్ని జిల్లాలకు విస్తరింప చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు నంద్యాల వెంకట్‌గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నాటి కాకతీయ రాజులు ఆనాటి పరిపాలన కనుగుణంగా ఎత్తేఐన కండలను గుట్టలను మలిచి గొల్ల కట్టు చెరువులుగా నిర్మాణం చేశారని కాకతీయ రాజులు ఆనాటి



ఇంజనీరింగ్ విధానం రాతి కట్టడాలు గొలుసు కట్టడానికి 850 సంవత్సరాలు అయినా కూడా చెక్కు చెదరకుండా తెలంగాణ రాష్ట్రంలో రామప్ప పాకాల, ఇతర జిల్లాలో వారు నిర్మాణం చేసినటువంటి గొలుకట్టు చెరువులు ఇప్పటికీ కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రైతులకు త్రాగునీరు సా గు నీ రు అందిస్తున్నామని వారి త ం ా వ త ఏర్పడుతున్నటువంటి ప్రభుత్వాలు బ్రిటిష్ పరిపాలన నైజం పరిపాలనలో కూడా ప్రజల అవసరాల కోసం నిర్మాణం చేశారని ముఖ్యంగా కాకతీయుల నాటి నిర్మాణం చేసినటువంటి చెరువులే ఇప్పటి వరకు ప్రజలకు జీవనాదారమని వాటిని కొన్ని వందల సంవత్సరాలు కనుక రాష్ట్రం మొత్తం మీద నాటి చెరువుల్లో, కుంటల్లో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమైనాయని వాటి స్థానంలో నేటి ప్రభుత్వం హైడ్రా పేరుతో గొప్ప కార్యక్రమం చేపట్టిందని ఇట్టి కార్యక్రమాన్ని కొన్ని వర్గాలు దూరం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాయని హైడ్రా అనేది తెలంగాణకి తప్పనిసరి అవసరమని లేకుంటే నేటి పాలకులు నిర్మాణం చేసినటువంటి చెరువులు, కుంటలు ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమైనాయని వాటి స్థానంలో నేటి ప్రభుత్వం హైడ్రా పేరుతో గొప్ప కార్యక్రమం చేపట్టిందని ఇట్టి కార్యక్రమాన్ని కొన్ని వర్గాలు దూరం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాయని హైడ్రా అనేది తెలంగాణకి తప్పనిసరి అవసరమని లేకుంటే నేటి పాలకులు నిర్మాణం చేసినటువంటి చెరువులు, కుంటలు ప్రభుత్వ స్థలాలు కొన్ని వందల వేల ఎకరాలు అన్యాక్రింతమైనాయని పై విషయాల గ్రామీణ ప్రాంతాల్లో కూడా విత్తసరించి కుంటలు, చెరువుల, ప్రభుత్వ స్థలాలు పాఠశాల స్థలాలు స్మశానవాటికలు చెరువు ఆనుకొన్నటువంటి కాలి స్థలాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి



## బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ విఫలం

## భువనగిరిలో గులాబీ జెండా ఎగరవేయాలి ఖాయం

*భువనగిరి రూరల్ జూలై 13 ప్రభాతవార్త :*

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపె ధ్యేయంగా ప్రతి కార్యకర్త కృషి చేసి, భువనగిరి జిల్లాపై గులాబీ జెండా ఎగరవేయాలని జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,... గత పార్లమెంటు ఎన్నికల్లో రైతుబంధు వేసి, మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న క్రమంలో రైతు భరోసాని ఎన్నికల భరోసాగా మారుస్తూ రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగు రాకేష్ రెడ్డి మాట్లాడుతూ,... పది సంవత్సరాలు కేసీఆర్ హయంలో గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేశారని పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక లు, పల్లె ప్రగతి, క్రీడా ప్రాంగణంలు, స్మశాన వాటిక ప్రాంగణములు, పల్లె పల్లెకు హరితవనం లు, ప్రతి గ్రామానికి ప్రతి పల్లెలకు వైకుంఠధామం లు, తో పాటు వేల కోట్లు వెచ్చించి గ్రామాలలో అనేక రకాలుగా అభివృద్ధి చేశారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 18 నెలలో చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు కమిటీల పేరుతో లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని,కాంగ్రెస్ కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఇష్ట అనుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటివరకు 750 మంది రైతులు ఆత్మహత్య లు చేసుకున్నారని కాంగ్రెస్ వైఫల్యాలను కార్యకర్తలు గ్రామీణ ప్రజలకు వివరించాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కందేపల్లి వద్ద పంప్ హౌస్ నుండి మల్లన్న సాగర్, ద్వారా బస్వాపురం ప్రాజెక్టును నీళ్లతో నింపి రైతులకు సాగునీరు అందించి ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కార్యచరణ తయారు చేసుకుని రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేయబడతామని ఆమే హెచ్చరించారు.ఆలేదు మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్యగౌడ్ మాట్లాడుతూ,... బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని జీవోలు తెచ్చి బీసీలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నామని చెప్పి, ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి, అభివృద్ధి చేయడంలో పూర్తిగా కాంగ్రెస్ పార్టీ విఫలం చెందిందని అన్నారు. మహిళలకు 2500 రూపాయలు ఏమైనాయని, స్కూటీ,లు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు. 6 గ్యారంటీలలో ఇంతవరకు ఏ యొక్క పథకం పూర్తి చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్లమెంటు ఇన్చార్జి క్యామ మల్లేష్ జిల్లా నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి,మాజీ జెడ్పిటిసి,మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*మిర్యాలగూడ. జూలై 13 ప్రభాతవార్త*





ఉచిత వైద్య శిభిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. తెలంగాణ సిక్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షురాలు, మాజీ ఎస్పీఎఫ్ డీజీ తేజ్ దీప్ కౌర్ ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించి మాట్లాడారు. నిరుపేద సిక్కు మతస్తుల ఆరోగ్యం కోసం వైద్య శిబిరాలు నిర్వహించడం పట్ల అభినందనీయమన్న కలెక్టర్, పేద సిక్కుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న హబ్సో సంస్థకి ఐదు లక్షలు కేటాయింపుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎస్పీఎఫ్ మాజీ డిజి తేజ్ దీప్ కౌర్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిభిరానికి ఖమ్మం, విజయవాడ, సూర్యాపేట, కోదాడ, నల్గొండ, చిట్యాల ప్రాంతాల నుంచి పేదలు వచ్చినట్లు తెలిపారు. అనంతరం స్థానిక టాకా రోడ్డులో ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ ని సభ్యులు ప్రారంభించారు. పేద రికంలో ఉన్న సిక్కులకి ఇండ్ల స్థలాలు కేటాయించాలని కలెక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ రమేష్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ తిరునగర్ భార్గవ్, మాజీ కౌన్సిలర్ అమృతం దుర్గ సత్యం, పరమేందర్ సింగ్, మాన్సింగ్, దర్శన్ సింగ్, ఇందర్ సింగ్ ,కిరణ్ అజిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా మైసమ్మ బోనాల మహోత్సవాలు

*చౌటుప్పల్, జూలై 13 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో హైద్రాబాద్-విజయవాడ ప్రధాన జాతీయ రహదారి పక్కనే వెలసిన శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయ ంలో ఆదివారం బోనాల మహోత్సవ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలతో ఆలయ పరిసరాల్లో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సిఐ మన్మదకుమార్, మాజీ జడెఈప్టిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ ఛైర్మన్ మల్లారెడ్డి, ఇఓ మోహన్‌బాబులు పాల్గొని ప్రారంభించారు. వేడుకల్లో ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎస్.మోహన్‌బాబు, ఆలయ చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డిల చేతుల మీదుగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేడుకల్లో ఆలయ ధర్మకర్తలు బుర్ర స్వామి, అత్తాపురం అంజిరెడ్డి, చిట్టంపల్లి జంగయ్య, కంచర్ల ప్రవీణ్‌రెడ్డి, సోమ రాఘవేందర్‌రెడ్డి, ఎలవర్తి రవీందర్, గుండ్ల అశోక్, ఎల్లంకి రమేష్‌చారి, సంగం యాదమ్మ, మల్లేవం, పకీరు గణేష్‌రెడ్డి, చేకూరి మహేష్, ఈదుదుల లింగస్వామి, పబ్బు కిరణ్‌గౌడ్, ఆలయ అర్చకులు శివప్రసాద్ వర్మ, సిబ్బంది ఎ.సత్తిరెడ్డి తదితరులున్నారు.

# ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ సర్కార్

*చౌటుప్పల్, జూలై 13 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో హైద్రాబాద్-విజయవాడ ప్రధాన జాతీయ రహదారి పక్కనే వెలసిన శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయంలో బోనాల మహోత్సవ వేడుకలను ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించగా, వేద పండితులు ఆశీర్వచనం అందించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో విరాజిల్లాలని మైసమ్మ తల్లిని వేడుకున్నామని తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలపై తనదైన శైలిలో ఆరు గ్యారంటీ మోసాలుగా అభివర్ణించారు. బతుకమ్మ చీరెలు బంద పెట్టారు. పించను పైసలు పెంచుతామని మోసం చేశారన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి నేటి వరకు ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో లబ్దిదారుల ఎంపికలో అనేక అవక్రమాలకు తావిస్తూ ఎంపిక చేశారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్, సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచు బొంతల ఓం ప్రకాష్, ఈద్దుల వెంకటేశం, గ్రామ బిఆర్ఎస్ కన్వీనర్ ముదిగొండ వెంకటేష్, కో-కన్వీనర్ జొన్నగంటి గోపాల్, శిలువేరు వెంటకేశం, బుర్ర జంగారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ గుర్రం శివకుమార్, మల్కాగిజి శ్రీశైలం, యూత్ కన్వీనర్ చామట్ల పరమేష్, ప్రచార కార్యదర్శి రాచర్ల వెంటకేశం, శివగౌడ్‌లతో పాటు పాటు బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, పర్వతాలు, చిన్నం బాలరాజు, శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.

